www.aashwi.net / in
PRGI NO. TGMUL/26/A2874

# ఆశ్వి అప్డేట్స్

AASHWI UPDATES ENGLISH I TELUGU I HINDI DAILY

బుధవారం, 29-07-2026 | రంగారెడ్డి Rangareddy | సంపుటి : 01 Volume : 01 | సంచిక :88 Issue : 88 | పేజీలు :08 pages :08 | వెల : రూ.02 price : ₹.02 | www.aashwi.net/in

## జామాకుతో ఇన్ని ప్రయోజనాలా..?



6




## యువ ఆటగాళ్ల ఆకలే మా బలం

8

# హైడ్రా సంస్కరణ కాదు..
# అరాచక సంస్థ..

## అధికారంలోకి వస్తే హైడ్రాను రద్దు చేస్తామన్న కేటీఆర్

హైకోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టు: కేటీఆర్

'హైడ్రా అరాచక సంస్థ' అంటూ తీవ్ర విమర్శలు

రేవంత్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటు వ్యాఖ్యలు

'మాపైనే కేసులు, దాడులు' అంటూ కాంగ్రెస్‌పై ఆరోపణలు

బండి సంజయ్ కుమారుడి అంశాన్ని ప్రస్తావించిన కేటీఆర్

'రహస్య మిత్రులు ఎవరో ప్రజలకు తెలుసు' అంటూ విమర్శలు

రేవంత్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం

ఢిల్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం

హైడ్రా వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కిన తెలంగాణ




**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు: 'హైడ్రా' అరాచక సంస్థ, అధికారంలోకి వస్తే బంగాళాఖాతంలో వేస్తాం! హైడ్రా (HYDRAA) వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వేదికగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో మిగతా 2లో..

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

# రేవంత్ ఫైర్..

ఏపీలో రూ.10 వేల కోట్ల బకాయిలు..

తెలంగాణను ప్రశ్నించే హక్కు బీజేపీకి లేదు

ముందు ఏపీ బకాయిలు చెల్లించండి.. తర్వాత తెలంగాణను ప్రశ్నించండి

బీఆర్ఎస్ ఎగవేతలే నేటి భారానికి కారణం

బీజేపీ, బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు

ఏ ఏడాది బకాయిలు ఆ ఏడాదే చెల్లిస్తామని హామీ

**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, అక్కడ ఎన్డీఏ (NDA) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ బీజెపి నేతలు ఎందుకు నోరు మిగతా 2లో..





02

## జార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ దెబ్బ

ఒకేసారి 16 మంది లొంగుబాటు

హింసా మార్గానికి స్వస్తి చెప్పిన నేతలు

పునరావాస పథకాలకు ఆకర్షితులైన సభ్యులు

లొంగిపోయిన వారిలో ఆరుగురు కీలక నేతలు

రూ. 39 లక్షల భారీ రివార్డు కలిగిన కేడర్లు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పునరావాసం




## మోదీ వీడియో తొలగింపుపై మెటా క్షమాపణ

సాంకేతిక పొరపాటేనని స్పష్టత

కేంద్రం సమన్లతో క్షమాపణలు

నీట్ అక్రమాలపై ప్రధాని సందేశం

ఫేస్‌బుక్ వేదికగా యువతకు హామీ

పేపర్ లీకేజీలపై కఠిన చట్టాలు

మోదీ ప్రసంగంలో కీలక అంశాలు

02

## రైతు నేస్తంతో రైతుల చెంతకు సాంకేతికత

సచివాలయంలో 100వ ఎపిసోడ్ సంబరాలు

మంత్రులు, అధికారుల సమక్షంలో వేడుకలు

దేశంలోనే తొలి డిజిటల్ వేదిక

1600 రైతు వేదికల ద్వారా లక్షలాది మందికి అనుసంధానం

ఎల్-నినో సవాళ్లకు కంటింజెన్సీ ప్రణాళిక

రైతులకు నిరంతరం తోడ్పాటునందిస్తామన్న సీఎస్

ప్రతి మంగళవారం ప్రత్యక్ష సంభాషణ

రైతు-శాస్త్రవేత్తల అనుసంధానంతో సమస్యలకు పరిష్కారం



**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

రైతు చెంతకు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడమే ధ్యేయంగా ప్రారంభమైన 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన శతావధి ఎపిసోడ్ వేడుకలు అత్యంత ఘనంగా సాగాయి. ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, మిగతా 2లో..

# జూరాలకు కృష్ణమ్మ ఊరట



సాగర్ ఆయకట్టు రైతుల్లో ఆందోళన

బీఆర్ఎస్ నాటకాలపై మంత్రి వాకిటి ఫైర్

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు జలకళ

ఎగువ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద ప్రవాహం

శ్రీశైలానికి నీటి విడుదల, ఎత్తిపోతల ప్రారంభం

పెరుగుతున్న నీటి నిల్వలతో హర్షం

**జోగులాంబ గద్వాల, ఆశ్వి అప్డేట్స్:**

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రముఖ నీటిపారుదల ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల జలాశయం కృష్ణా నదీ ప్రవాహంతో సంతరించుకుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి ఎగువన నీటిని కిందకు విడుదల చేయడంతో జూరాల ప్రాజెక్టులోకి వరద నీరు వేగంగా వచ్చి చేరుతోంది. దీంతో జలాశయంలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ నిండు కుండలా మిగతా 2లో..

## టెలివిజన్ అవార్డుల్లో తెలంగాణ ఆత్మ ప్రతిబింబించాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక సూచన

టీవీ అవార్డుల రూపకల్పనపై మంత్రి సమీక్ష

కమిటీ సభ్యులతో కోమటిరెడ్డి ఉన్నత స్థాయి సమావేశం

అవార్డులకు మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు పేరు

సీఎంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి

తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పేలా లోగో

మార్గదర్శకాలు: కమిటీకి కీలక ఆదేశాలు జారీ

టీవీ రంగానికి మహిళలు, వృద్ధుల ఆదరణ

నిష్పాక్షికంగా నిర్వహించాలని కమిటీకి సూచన

02





02

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజావాణిని తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి

అధికారులతో ఫోన్లలో మాట్లాడి తక్షణ ఆదేశాలు

భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదులపై సమీక్ష

ప్రవాసి ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి

విదేశాల్లో ఉన్న తెలంగాణ పౌరుల కష్టాలపై స్పందన

శాఖల వారీగా సమస్యల పరిష్కార తీరుపై ఆరా

నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కఠిన ఆదేశాలు

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు

చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య



02

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై రేవంత్ ఫైర్..



**మొదటిపేజీ తరువాయి**

మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించిన తర్వాతే తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు వారికి ఉంటుందని స్పష్టం చేశారు. 'నవ్వితే నాకేటి సిగ్గు' అన్నట్లుగా బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని, బీఆర్ఎస్‌కు వంతపాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**గత ప్రభుత్వ నిర్వాకమే నేటి ఆర్థిక భారం**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఎగవేతల వల్లే ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశం నేడు పెద్ద ఆర్థిక భారంగా మారిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం ఏకంగా రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెట్టి వెళ్లిందని ఆయన గుర్తుచేశారు. ఆనాడు ఈ బకాయిలపై మాట్లాడని నేతలు, నేడు రాజకీయ లబ్ధి కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్ కృష్ణయ్య, కిషన్ రెడ్డి వంటి నేతలు ఏపీలోని బకాయిలపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని నిలదీశారు.

**ఏ ఏడాది బకాయిలు ఆ ఏడాదే చెల్లిస్తాం!**

ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు, కళాశాలల యజమాన్యాలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యే లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ప్రతి ఏటా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును ఏ ఏడాదిది ఆ ఏడాదే క్రమం తప్పకుండా చెల్లిస్తామని స్పష్టం చేశారు. దీనికోసం ముందస్తుగా (అడ్వాన్స్‌గా) బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని వెల్లడించారు. ఈ పథకం అమలు కోసం సంవత్సరానికి దాదాపు రూ. 2,400 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని వివరించారు.

**టీజీపీఎస్సీలో పారదర్శకత.. యూపీఎస్సీ తరహా నిర్వహణ**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) పనితీరుపై మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, కమిషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC) తరహాలో ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోకుండా ప్రతి పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో 'గ్లోబరీనా' వంటి వివాదాస్పద సంస్థపై అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్లే సిబిఎస్ఈలో సైతం అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం నిరుద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా కట్టుదిట్టమైన పద్ధతుల్లో నియామక ప్రక్రియలను కొనసాగిస్తుందని పునరుద్ఘాటించారు.

# జార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ దెబ్బ

- **ఒకేసారి 16 మంది లొంగుబాటు**
- **హింసా మార్గానికి స్వస్తి చెప్పిన నేతలు**
- **పునరావాస పథకాలకు ఆకర్షితులైన సభ్యులు**
- **లొంగిపోయిన వారిలో ఆరుగురు కీలక నేతలు**
- **రూ. 39 లక్షల భారీ రివార్డు కలిగిన కేడర్లు**
- **ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పునరావాసం**
- **లొంగిపోయిన వారికి ఆర్థిక నిధి, సహకారం**
- **ఛత్తీస్‌గఢ్‌లోనూ మరో ఎనిమిది మంది లొంగుబాటు**

**రాంచీ, ఆశ్వి అప్డేట్స్:**

జార్ఖండ్ రాజధాని రాంచీ వేదికగా మావోయిస్టుల నెట్‌వర్క్‌కు తీవ్ర విఘాతం కలిగింది. తీవ్రవాద, హింసాత్మక మార్గాన్ని వీడి, రాజ్యాంగంపై అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకంతో ఏకంగా 16 మంది మావోయిస్టులు పోలీసు అధికారుల సమక్షంలో లొంగిపోయినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ పరిణామం జార్ఖండ్ పోలీస్ శాఖకు మరియు భద్రతా బలగాలకు లభించిన అతిపెద్ద విజయంగా అధికారులు వర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆకర్షణీయమైన పునరావాస పథకాలకు ఆకర్షితులై, శాంతియుత జీవనం గడపాలనే ఉద్దేశంతోనే మావోయిస్టులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. భద్రతా బలగాలు నిరంతరం చేపడుతున్న వ్యూహాత్మక ఆపరేషన్లు, పెట్రోలింగ్, నిఘా చర్యల వల్ల ఒత్తిడి పెరిగి మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని అధికారులు తెలిపారు.

ఇప్పుడు లొంగిపోయిన 16 మంది మావోయిస్టులలో ఆరుగురు అత్యంత కీలక స్థానాల్లో ఉన్న అగ్రనేతలు కావడం విశేషం. ఈ ఆరుగురిపై ప్రభుత్వం గతంలోనే రూ. 39 లక్షల మేర భారీ రివార్డులను ప్రకటించి ఉంది. తీవ్రమైన నేర విచారణలు, అనేక రకాల హింసాత్మక ఘటనలు మరియు దాడులలో వీరికి ప్రత్యక్ష ప్రమేయం ఉన్నట్లు పోలీసుల రికార్డులు వెల్లడిస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనలు, లొంగివేత విధానాలకు అనుగుణంగా ఆయుధాలు త్యజించిన మావోయిస్టులందరికీ తగిన పునరావాస సదుపాయాలు కల్పిస్తామని సీనియర్ పోలీస్ అధికారులు ప్రకటించారు. వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు సమాజంలో శాంతియుతంగా, గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో కూడా మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, అక్కడ మరో ఎనిమిది మంది మావోయిస్టులు లొంగిపోయారని జార్ఖండ్ పోలీస్ ఐజీ (ఆపరేషన్స్) నరేంద్ర కుమార్ సింగ్ మీడియాకు వివరించారు. లొంగిపోయిన ఈ బృందంలో రూ. 15 లక్షల భారీ రివార్డు కలిగిన ఒక కీలకమైన కేంద్ర కమిటీ సభ్యుడు కూడా ఉన్నారని ఆయన వెల్లడించారు.తాజాగా లొంగిపోయిన వారి జాబితాలో ముగ్గురు జోనల్ కమిటీ సభ్యులు, ముగ్గురు సబ్‌జోనల్ కమిటీ సభ్యులు మరియు ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారని ఐజీ తెలిపారు. సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించే స్థానిక, ప్రాంతీయ నేతలు ఇలా పెద్ద సంఖ్యలో బయటకు రావడం వల్ల సాయుధ మావోయిస్టు నెట్‌వర్క్ ఆ ప్రాంతంలో దాదాపు కూలిపోయిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ రోజు జార్ఖండ్ పోలీసుల చరిత్రలోనే ఒక గుర్తుండిపోయే రోజు అని, ఇది పోలీసు శాఖ సాధించిన మహత్తర విజయమని ఐజీ నరేంద్ర కుమార్ సింగ్ కొనియాడారు. రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు దాదాపుగా అంతమొందించబడ్డాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరంతర ఆపరేషన్ల వల్ల విద్రోహ శక్తుల బలం పూర్తిగా క్షీణించిందని చెప్పారు.ఇంకా అక్కడక్కడా కొందరు మావోయిస్టులు చురుకుగా ఉంటూ అటవీ ప్రాంతాల్లో కదలికలు సాగిస్తున్నారని, వారి ఆచూకీ కోసం భద్రతా బలగాలు నిరంతర శోధన చర్యలు (కూంబింగ్) కొనసాగిస్తున్నాయని ఐజీ స్పష్టం చేశారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోని పక్షంలో పోలీసు ఎదురుకాల్పులు, వ్యూహాత్మక ఆపరేషన్ల సమయంలో ప్రాణాలు కోల్పోక తప్పదని హెచ్చరించారు.




# మోదీ వీడియో తొలగింపుపై మెటా క్షమాపణ

- **సాంకేతిక పొరపాటేనని స్పష్టత**
- **కేంద్రం సమన్లతో క్షమాపణలు**
- **నీట్ అక్రమాలపై ప్రధాని సందేశం**
- **ఫేస్‌బుక్ వేదికగా యువతకు హామీ**
- **పేపర్ లీకేజీలపై కఠిన చట్టాలు**
- **మోదీ ప్రసంగంలో కీలక అంశాలు**
- **జులై 28న కొద్దిసేపు నిలిచిపోయిన వీడియో**
- **తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, ఆశ్వి అప్డేట్స్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ ఖాతాలో పోస్ట్ చేసిన ఒక వీడియోను కొద్దిసేపు తొలగించిన వివాదంపై ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా సంస్థ కేంద్ర ప్రభుత్వానికి క్షమాపణలు తెలిపింది. ప్రధాని వీడియోను తాము ఉద్దేశపూర్వకంగా తొలగించలేదని, కేవలం సాంకేతిక లోపం వల్లే ఈ పొరపాటు జరిగిందని మెటా ప్రతినిధి స్పష్టం చేశారు. ఐటీ మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన తీవ్ర ఆదేశాల అనంతరం సదరు వీడియోను పునరుద్ధరించి, మళ్లీ అందరికీ కనిపించేలా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

నీట్‌యూజీ 2026 పరీక్షల్లో జరిగిన అక్రమాలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతృత్వంలో విద్యార్థులు దేశవ్యాప్తంగా సుదీర్ఘ నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జులై 23న ప్రధాని మోదీ ఫేస్‌బుక్ వేదికగా మొదటిసారిగా నేరుగా యువతను (జెన్‌జీ) ఉద్దేశించి ప్రసంగించారు. ఈ వీడియో సందేశంలో పరీక్ష పేపర్ లీకేజీలకు పాల్పడే నేరస్థులపై ప్రభుత్వం అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటుందని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బలమైన హామీ ఇచ్చారు.

తన ప్రసంగంలో ప్రధాని మాట్లాడుతూ, పేపర్ లీక్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కఠిన నిబంధనలతో కూడిన ముసాయిదా చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. దేశంలోని 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు, విద్యా సంవత్సరం వృథా కాకుండా చూడడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని మోదీ ఆ వీడియోలో పేర్కొన్నారు.అయితే జులై 28న తెల్లవారుజామున ఈ వీడియో యాక్సెస్ కొద్దిసేపు నిలిచిపోవడంతో ఫేస్‌బుక్‌లో ప్రధాని పోస్ట్ కనిపించకుండా పోయింది. దేశ ప్రధాని అధికారిక వేదికగా చేసిన పోస్ట్ మాయమవ్వడాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. వీడియోను ఎందుకు తొలగించారో వివరణ ఇవ్వాలంటూ మెటా గ్లోబల్ పబ్లిక్ పాలసీ హెడ్‌కు కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ తక్షణమే సమన్లు జారీ చేసింది. దీంతో దిగివచ్చిన మెటా ప్రతినిధి స్పందిస్తూ, ప్రధాని వీడియో తొలగింపు పొరపాటున జరిగిందని, దానిని వెంటనే పునరుద్ధరించామని ప్రకటన విడుదల చేశారు.

జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో వారి డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేసింది. ఇందులో భాగంగానే సోమవారం పార్లమెంట్‌లో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్లు, 2026'ను ప్రవేశపెట్టింది. ఈ ప్రతిపాదిత కొత్త చట్టం ప్రకారం పరీక్షల అక్రమాలకు పాల్పడే నిందితులకు 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధిస్తారు. కేసుల వేగవంతమైన విచారణకు ప్రత్యేక కోర్టులు పనిచేస్తాయి.మరోవైపు 'నీట్' ఆందోళనల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. సోమవారం సీజేపీ ప్రతినిధి ఆశుతోష్ రాంకా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌లను ప్రశ్నించారు. నిరసనలు తెలిపిన విద్యార్థులపై ఎలాంటి పోలీసు చర్యలు తీసుకోమని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ మాట తప్పిందని విమర్శించారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆశుతోష్ రాంకా డిమాండ్ చేశారు. బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో వందలాది మంది విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఢిల్లీ సహా ఇతర ప్రాంతాల్లో ఆందోళనలకు మద్దతు ఇచ్చిన వాలంటీర్లను వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ప్రశాంతంగా ఆందోళనలు చేసిన యువతపై నమోదు చేసిన అన్ని ఎఫ్ఐఆర్‌లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని సీజేపీ డిమాండ్ చేసింది. భవిష్యత్తులో కూడా నిరసనకారులపై ఎలాంటి కొత్త కేసులు నమోదు చేయబోమని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా లిఖితపూర్వక హామీ ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ తీరును ఎండగడుతూ, విద్యార్థుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని సీజేపీ నాయకులు పునరుద్ఘాటించారు.

# జూరాలకు కృష్ణమ్మ ఊరట

**మొదటిపేజీ తరువాయి**

మారుతోంది. జూరాల ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా, ప్రస్తుతం నీటి మట్టం 8.989 టీఎంసీలకు చేరుకుందని నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఎగువన ఉన్న ప్రాజెక్టుల నుంచి జూరాల జలాశయానికి సుమారు 29,668 క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో వస్తోందని అధికారులు తెలిపారు. జలాశయంలో నీటి మట్టం గరిష్ఠ స్థాయికి చేరువకావడంతో, వచ్చిన నీటిలో 27,210 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. అంతేకాకుండా, పరివాహక ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాల కోసం నెట్టెంపాడు మరియు కోయిల్‌సాగర్ రిజర్వాయర్లకు ఎత్తిపోతల పథకాల (లిఫ్ట్ ఇరిగేషన్) ద్వారా నీటిని తోడే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.

మరోవైపు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇటీవల కర్ణాటకలోని గూడూరు ప్రాంతాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలను రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక శాఖల మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా ఖండించారు. కృష్ణా నది జలాల నిర్వహణ మరియు పరిరక్షణపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని ఆయన మండిపడ్డారు. గత పదేళ్ల తమ పాలనా కాలంలో కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా డ్యాంలు నిర్మిస్తుంటే ఎందుకు ప్రశ్నించలేదని సభ వేదికగా నిలదీశారు.

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిధిలోని రైతుల ప్రయోజనాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా, భీమా నదుల నీటిని సమర్థవంతంగా నిల్వ చేసి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలనే కనీస ఆలోచన కూడా గత పాలకులకు లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోందని, కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి కృష్ణా, భీమా నదులపై బ్యారేజీకమ్‌బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నివేదికలను సిద్ధం చేశామని తెలిపారు.

జూరాల ప్రాజెక్టు పరిధిలోని భూత్పూర్, అంకెనపల్లి, దాదంపల్లి, నేడుగం, అనుగొండ వంటి ముంపు గ్రామాల ప్రజల సమస్యలను గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాల అభివృద్ధి, పునరావాస ప్యాకేజీలు మరియు భూత్పూర్ డ్యాం విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. పాలమూరు ప్రజల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, బీఆర్ఎస్ నేతలు ప్లకార్డులు పట్టుకుని డ్రామాలు చేస్తున్నారని, వారిని ప్రజలు ఇక నమ్మరని స్పష్టం చేశారు.

జూరాల పరిధిలో జలకళ కనిపిస్తున్నప్పటికీ, మరోవైపు నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు మాత్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తి నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం కేవలం 513.10 అడుగులు మాత్రమే ఉంది. ఇది దాదాపు డెడ్ స్టోరేజ్ (నీటిని వాడుకోలేని కనిష్ఠ స్థాయి)కి చేరువలో ఉందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. నాగార్జునసాగర్ జలాశయం మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 136 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది.

ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి కేవలం 900 క్యూసెక్కుల నీరు మాత్రమే ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతోంది. అంతే మొత్తంలో అంటే 900 క్యూసెక్కుల నీటిని హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాల కోసం ఔట్‌ఫ్లోగా విడుదల చేస్తున్నారు. జలాశయంలో నీటి నిల్వలు అట్టడుగుకు చేరడం మరియు ఇన్‌ఫ్లో కూడా నామమాత్రంగా ఉండటంతో పంటలకు నీరు విడుదల చేసే పరిస్థితి కనిపించడం లేదని ఆయకట్టు రైతులు కలవరపడుతున్నారు.ఈ ఏడాది ఏర్పడిన ఎల్‌నినో ప్రభావం వల్ల ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందుతుందో లేదోనని రైతులు దిగులు చెందుతున్నారు. గతేడాది జూలై చివరి నాటికి ఎగువన వర్షాలు సమృద్ధిగా కురిసి నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా రైతులు గుర్తుచేసుకుంటున్నారు. కాగా, ఎగువన వర్షాలు పడి ఆయకట్టును ఆదుకునేలా కృష్ణమ్మ శాంతించాలని సాగుదారులు దేవుడిని వేడుకుంటున్నారు.

# హైడ్రా సంస్కరణ కాదు.. అరాచక సంస్థ..

**మొదటిపేజీ తరువాయి**



విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి కేసులు పెట్టేది, దాడులు చేసేది తమపైనేనని మండిపడ్డారు. బండి సంజయ్ కొడుకును రేవంత్ రెడ్డి కాపాడారని, ఎవరికి ఎవరు రహస్య మిత్రులో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంపై ఎంత ఒత్తిడి తెచ్చినా రేవంత్ రెడ్డితో తాము నిరంతరం తలపడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

**హైడ్రా ఒక బ్లాక్‌మెయిల్ టూల్..**

హైడ్రా అనేది సంస్కరణ కాదని, అదొక అరాచక సంస్థ అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బిల్డర్లను బ్లాక్‌మెయిల్ చేయడానికి, ఆర్ఆర్ టాక్స్ పేరుతో డబ్బులు గుంజడానికి రేవంత్ రెడ్డి హైడ్రాను ఒక టూల్‌లా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వసూలు చేస్తున్న ఈ డబ్బులు చివరకు బిఆర్ఎస్ , కాంగ్రెస్ ఖాతాలకే వెళ్తున్నాయని విమర్శించారు. సీఎం సోదరుడి ఇల్లు, ఇతర మంత్రుల ఇళ్లు చెరువుల్లో ఉన్నప్పటికీ వాటిని ముట్టడం లేదని, కేవలం పేదలనే హైడ్రా టార్గెట్ చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అన్నదమ్ములే పెద్ద కబ్జాకోరులని, భూమిని భూహరతిగా మింగేస్తున్నారని తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. చట్టం అందరికీ ఒకేలా ఉండాలని, చట్టానికి ఎవరూ మినహాయింపు కాకూడదని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తెచ్చే ప్రతి స్కీమ్ వెనుక ఒక స్కామ్ ఉంటుందని, తాము అధికారంలోకి వచ్చాక హైడ్రాను బంగాళాఖాతంలో పడేస్తామని తేల్చి చెప్పారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్, అప్పులపై స్పష్టత**

2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా గత ప్రభుత్వాల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని కేటీఆర్ గుర్తుచేశారు. ఆనాడు తాము రూ. 72 వేల కోట్ల అప్పులతో పాలన మొదలుపెట్టి, రూ. 2 లక్షల కోట్ల వరకు అప్పు చేశామని, అయితే దానికి తగ్గట్టుగానే రాష్ట్రంలో ఆస్తులను కూడా భారీగా పెంచామని వివరించారు. కొత్తగా భవనాలు లేదా ఇళ్లు ఏవీ నిర్మించకుండా, కేవలం పేర్లు మార్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని ఎద్దేవా చేశారు.

**కేంద్ర మంత్రితో భేటీ – రైల్వే, ఐటీ రంగాల వినతులు**

రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రజల బాగుగోళ్లే తమకు ముఖ్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్ర రైల్వే, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు. సౌత్ రైల్వే జోన్ పునర్విభజనలో భాగంగా వరంగల్ ప్రజల సుదీర్ఘ కోరిక అయిన కాజీపేట రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్‌కరీంనగర్ (మనోహరాబాద్‌కొత్తపల్లి) లైన్‌లో సిద్దిపేట వరకు రైల్వే లైన్ పూర్తయిందని, మిగిలిన 75 కిలోమీటర్ల లైన్‌ను త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సహాయ నిరాకరణ వల్లే ఈ పనులు ఆగాయని, ఈ ప్రాధాన్యత గల లైన్‌కు నిధులు ఇవ్వాలని కోరారు. దీనితో పాటు సిరిసిల్ల, వేములవాడ రైల్వే స్టేషన్లను 'అమృత్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.

ఐటీ రంగం అభివృద్ధి గురించి మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోని 10 ప్రాంతాల్లో నిర్మించిన ఐటీ హబ్‌లు నేడు కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల భూత్ బంగ్లాల్లా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో ఐటీ ఉద్యోగాల వృద్ధి మందగించిందని, తమ పాలన ముగిసేనాటికి ఉన్న ఉద్యోగాల్లో దాదాపు 7,000 ఉద్యోగాలు తగ్గాయని తెలిపారు. వరంగల్‌లో 'ఇండియా AI డేటా సెంటర్', కరీంనగర్, ఖమ్మంలో సైబర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరినట్లు వెల్లడించారు.

**దేశవ్యాప్త యువత నిరాశ, ఉద్యోగాలపై ప్రశ్నలు**

ఏ రాజకీయ పార్టీ అండ లేకుండా దేశంలో యువత తిరుగుబాటు జెండా ఎగురవేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని, మరి గత 12 ఏళ్లలో రావాల్సిన 24 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ తీవ్ర అసమర్థత వల్లే యువత ఆందోళనలను సరిగ్గా అడ్రస్ చేయలేకపోయిందని, ఆన్‌లైన్‌లో మొదలైన ఉద్యమం చివరికి ఉద్రిక్తంగా మారిందని అన్నారు. దేశంలోని యువతలో ప్రస్తుతం తీవ్ర నిరాశా నిస్పృహలు నిండి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# రైతు నేస్తంతో రైతుల చెంతకు సాంకేతికత

**మొదటిపేజీ తరువాయి**

వ్యవసాయ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, ఉన్నతాధికారులు మరియు పలు జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1600 రైతు వేదికలలో డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించి,రైతులను నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో అనుసంధానించిన కార్యక్రమం దేశంలోనే ఇది మొదటిదని మంత్రి తుమ్మల వెల్లడించారు. 2024 మార్చి 6న ప్రారంభమైన ఈ వేదిక ద్వారా ఇప్పటివరకు 27.30 లక్షలకు పైగా రైతులు ప్రయోజనం పొందారని చెప్పారు. ప్రత్యక్షంగా పాల్గొన్న రైతులలో 5.26 లక్షలకు పైగా మహిళా రైతులు ఉండడం విశేషం. గతంలో నిరుపయోగంగా మారిన రైతు వేదికలను నాలెడ్జ్ హబ్‌లుగా మార్చడంలో ఈ కార్యక్రమం విజయం సాధించిందన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. రైతు నేస్తం శతావధి ఎపిసోడ్ మైలురాయిని చేరుకోవడంలో కీలక పాత్ర పోషించిన రైతులు, శాస్త్రవేత్తలు మరియు అధికారులను అభినందించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ సిద్ధం చేసిన కంటింజెన్సీ ప్రణాళిక ప్రకారం రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక సలహాలు, తదితర మద్దతును అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రతి వారంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహించే రైతు నేస్తం లైవ్ కార్యక్రమంలో రైతులు అడిగే ప్రశ్నలకు శాస్త్రవేత్తలు వెంటనే సమాధానాలు అందిస్తున్నారు. పంటలు తెగుళ్ల బారిన పడకముందే తగిన నివారణ చర్యలు తీసుకునేందుకు ఈ వేదిక ఎంతో ఉపయోగపడుతోందని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్య ఎదురైన వెంటనే నిపుణుల సలహా అందడం వల్ల రైతులకు నష్టాలు తగ్గుతున్నాయని మంత్రులు వివరించారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జూలై నెలలో 218 మిమీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 150 మిమీ మాత్రమే కురిసి 27 శాతం వర్షపాత లోటు ఏర్పడిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. రానున్న రోజుల్లో ఉత్తర తెలంగాణలో అల్పపీడన వర్షాలు కురిసినప్పటికీ, ఇవి ప్రాజెక్టులు నిండటానికి లేదా భూగర్భ జలాలు పెరగడానికి సరిపోవని స్పష్టం చేశారు. కాబట్టి రైతులు కేవలం వర్షాలను చూసి ఎక్కువ నీరు అవసరమయ్యే వరి పంటపైనే ఆధారపడకుండా, ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు మరియు యుద్ధ పరిస్థితులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపుతున్న తరుణంలో,రైతు సాంకేతికంగా మారాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. భూగర్భ జలాల పరిస్థితిని బట్టి ప్రాంతాల వారీగా ఏ పంటలు అనుకూలమో శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేసి రాజుగా మార్చడమే ప్రభుత్వం మరియు రైతు నేస్తం యొక్క అంతిమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ 100వ ఎపిసోడ్ సందర్భంగా పలు జిల్లాల నుంచి వచ్చిన ఆదర్శ రైతులు తమ సాగు అనుభవాలను సభతో పంచుకున్నారు.



ఖమ్మం, జగిత్యాల, నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల రైతులు మాట్లాడుతూ.. రైతు నేస్తం ద్వారా లభించే సూచనలు తమకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని తెలిపారు. బోర్ల కింద ఆయిల్ పామ్, బోడ కాకర, ప్రకృతి వ్యవసాయం చేస్తూ తక్కువ నీటితో అధిక దిగుబడి, లక్షల్లో ఆదాయం పొందుతున్న విధానాలను ఇతర రైతులకు వివరించారు.

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

- **తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు**
- **చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి**
- **సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య**

**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు.

సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేక పోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని

## గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీపీఓ ఆకస్మిక తనిఖీ

- **రికార్డులపై క్షుణ్ణ పరిశీలన.. పారదర్శక పాలనకు అధికారుల సూచనలు**

**బూర్గంపాడు,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ నిధుల వినియోగంపై ప్రత్యక్షంగా సమీక్ష చేపట్టి సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి సంపత్ శ్రీనివాస్ వద్ద నుంచి వివిధ రిజిస్టర్లు, అభివృద్ధి పనుల వివరాలు, పథకాల అమలు పురోగతి, నిధుల వ్యయానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్నారు.పలు అంశాలపై ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.రికార్డుల నిర్వహణలో పారదర్శకత,ఖచ్చితత్వం పాటించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అభివృద్ధి పనిని చేపట్టాలని డీపీఓ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పంచాయతీ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న,



## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సీఐకు ఆదేశం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

**శంషాబాద్ జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

శంషాబాద్ కూరగాయల మార్కెట్ వచ్చే వాహనలకు ట్రాఫిక్ సిబ్బంది ఉదయం 7 గంటలు నుండి ఫోటోలు తీయడంతో వాహనదారులు మార్కెట్ కు రావాలంటే జరుగుతున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ సుభాష్ రెడ్డి తెలిపారు.మంగళవారం శంషాబాద్ ట్రాఫిక్ పోలీసులు మార్కెట్ కు వచ్చే వాహనాలపై ఫోటోలు తీసి వేయి రూపాయలు చలన విధిస్తున్న విషయంపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివరించడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ సుభాష్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రమేష్, కూరగాయల మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు సూచించారు.ఇదే విషయంపై మార్కెట్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు,పార్కింగ్ ఇబ్బందుల గురించి ట్రాఫిక్ పోలీసులతో ఫోన్లో సమాచారం చేరవేయడం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాష్ గాడు సూచించారు. అలాగే కూరగాయల మార్కెట్ కు రైతులు ,వ్యాపారులు,సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సీఐతో మాట్లాడారు.ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచి,మార్కెట్ వద్ద పార్కింగ్,రాకపోకల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా మార్కెట్ ఆర్థిదారుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తమ సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మేకల వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ సతీష్ రెడ్డి,సతీష్,సంజీవ్,దేవేందర్,బన్నీ,లింగం తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- **ప్రజావాణిని తనిఖీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**
- **అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి**
- **అధికారులతో ఫోన్లలో మాట్లాడి తక్షణ ఆదేశాలు**
- **భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదులపై సమీక్ష**
- **ప్రవాసి ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి**
- **విదేశాల్లో ఉన్న తెలంగాణ పౌరుల కష్టాలపై స్పందన**
- **శాఖల వారీగా సమస్యల పరిష్కార తీరుపై ఆరా**
- **నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కఠిన ఆదేశాలు**

**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

రాష్ట్రంలోని ప్రజల సమస్యలకు అత్యంత వేగవంతంగా మరియు పారదర్శకంగా పరిష్కారం అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు.ప్రజావాణికి వచ్చిన వినతులను పరిశీలించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడికక్కడే సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఫోన్లలో నేరుగా మాట్లాడి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 2బీహెచ్‌కే గృహాలు, రెవెన్యూ, మున్సిపల్ మరియు సంక్షేమ శాఖలకు సంబంధించిన దరఖాస్తులపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి పేద దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు లేదా ఇతర కారణాల వల్ల రకరకాల కష్టాలు, సమస్యలు ఎదుర్కొంటున్న తెలంగాణ నివాసితుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'ప్రవాసి ప్రజావాణి' అర్జీలను కూడా మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న మన వారి దరఖాస్తులను విదేశాంగ మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజావాణి వేదికగా ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న అర్జీల సంఖ్య, వాటి పరిష్కార నిష్పత్తి, శాఖల వారీగా అధికారులు తీసుకుంటున్న చర్యలపై మంత్రి సమగ్ర విచారణ జరిపారు. ప్రజా భవన్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ప్రతి వినతిని ఎంతో బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగానే సమస్యను పరిష్కరించి బాధితులకు సమాచారం అందించాలని కఠినంగా ఆదేశించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో భాగంలో తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజావాణి నిర్వహణ పద్ధతులు, ప్రజల నుంచి వస్తున్న స్పందన మరియు ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనాపరమైన అంశాలపై చర్చించి, అవసరమైన సూచనలు అందించారు.ప్రజల అర్జీలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతా అంశంగా భావిస్తోందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజావాణి ద్వారా దాఖలయ్యే ప్రతి వినతిపత్రానికి ఎలాంటి అవినీతి, జాప్యం లేకుండా పారదర్శకంగా, త్వరితగతిన పరిష్కారం అందేలా చూడటానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

జిల్లాల్లోని క్షేత్రస్థాయి అధికారులు ప్రజావాణికి వచ్చే వినతులపై త్వరితగతిన స్పందించాలని మంత్రి ఆదేశించారు. కేవలం వినతులు స్వీకరించడమే కాకుండా, సమస్యల తీవ్రతను బట్టి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖలో ప్రజావాణి అర్జీల పురోగతిని సమీక్షించడానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న పారదర్శక చర్యల వల్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని, సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే రీతిలో బాధితులకు అండగా నిలుస్తూ ప్రజా సమక్షంలోనే పాలన సాగిస్తామ

# టెలివిజన్ అవార్డుల్లో తెలంగాణ ఆత్మ ప్రతిబింబించాలి

- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక సూచన**
- **టీవీ అవార్డుల రూపకల్పనపై మంత్రి సమీక్ష**
- **కమిటీ సభ్యులతో కోమటిరెడ్డి ఉన్నత స్థాయి సమావేశం**
- **అవార్డులకు మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు పేరు**
- **సీఎంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి**
- **తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పేలా లోగో**
- **మార్గదర్శకాలు: కమిటీకి కీలక ఆదేశాలు జారీ**
- **టీవీ రంగానికి మహిళలు, వృద్ధుల ఆదరణ**
- **నిష్పాక్షికంగా నిర్వహించాలని కమిటీకి సూచన**

**హైదరాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించతలపెట్టిన టెలివిజన్ (టీవీ) అవార్డుల రూపకల్పన, అవసరమైన మార్గదర్శకాలు, లోగో మరియు అవార్డుల పేర్ల ఎంపికపై సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) మేనేజింగ్ డైరెక్టర్ ముకుంద రెడ్డి, టెలివిజన్ అవార్డుల కమిటీ చైర్మన్, సభ్యులు మరియు సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొని వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఇవ్వనున్న ఈ టెలివిజన్ అవార్డులకు బహుభాషా కోవిదుడు, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు పేరును పెట్టాలని కమిటీ సభ్యులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనపై మంత్రి స్పందిస్తూ.. పి.వి. నరసింహారావు వంటి మహోన్నత వ్యక్తుల పేర్లను పరిశీలించడంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు.

టెలివిజన్ అవార్డులకు సంబంధించిన విధివిధానాలు, నిబంధనలు, లోగో మరియు అవార్డుల పేర్ల నివేదికను వీలైనంత త్వరగా సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని కమిటీని మంత్రి ఆదేశించారు. రూపొందించే అవార్డుల పేరు మరియు లోగో తెలంగాణ రాష్ట్ర ఆత్మను, స్థానిక సంస్కృతిని, ప్రాంతీయ విశిష్టతను మరియు ప్రత్యేకతను స్పష్టంగా ప్రతిబింబించేలా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సమీక్షా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో టెలివిజన్ రంగం ప్రజలకు అత్యధిక వినోదాన్ని అందించే ప్రధాన మాధ్యమంగా మారిందన్నారు. ముఖ్యంగా గృహిణులు, మహిళలు మరియు వృద్ధులు ప్రతిరోజూ టెలివిజన్ కార్యక్రమాలు, సీరియళ్లు చూడటానికి విశేష ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఇంటా టీవీ రంగం భాగమైపోయిందని అభిప్రాయపడ్డారు. టెలివిజన్ రంగంలో తమ ప్రతిభను చాటుకుంటున్న నటీనటులు, ఇతర కళాకారులు మరియు వెనక ఉండి పనిచేసే సాంకేతిక నిపుణులను (టెక్నీషియన్లు) ప్రోత్సహించేందుకే ఈ అవార్డులను తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. సమాజానికి మంచి సందేశాలను ఇచ్చే సీరియళ్లు, ప్రత్యేక కార్యక్రమాలు, నాణ్యమైన కంటెంట్‌తో పాటు బాలల చిత్రాలను రూపొందించే ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లను గౌరవించేలా ఈ అవార్డులను తీర్చిదిద్దుతామన్నారు.రాష్ట్ర అవతరణ తర్వాత మొదటిసారిగా ప్రదానం చేయనున్న ఈ టెలివిజన్ అవార్డులను అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రీతిలో నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అవార్డు గ్రహీతల ఎంపిక ప్రక్రియ ఎలాంటి విమర్శలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా మరియు నిష్పాక్షికంగా జరగాలని కమిటీ చైర్మన్ మరియు సభ్యులకు మంత్రి స్పష్టమైన సూచనలు చేశారు. అర్హులైన నిజమైన ప్రతిభావంతులకే పురస్కారాలు దక్కాలని ఆదేశించారు.

ఈ అవార్డుల ఈవెంట్ నిర్వహణ బాధ్యతలను ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ముకుంద రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. వేడుకలను కన్నుల పండువగా జరిపేందుకు అనువుగా ఉండే రెండు లేదా మూడు ప్రధాన వేదికల (వెన్యూస్) జాబితాను ముందుగానే సిద్ధం చేసి ఉంచాలని చెప్పారు. ప్రదానోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో మైలురాయిగా నిలిచిపోయేలా ఏర్పాట్లు ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మరియు అధికారులు అందించిన పలు రకాల ప్రతిపాదనలు, సూచనలపై సమగ్రంగా చర్చించామన్నారు. వీటన్నింటినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆయనతో తుది విడత చర్చించిన అనంతరం అవార్డుల తేదీలు, లోగో మరియు పేరును అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి కోమటిరెడ్డి

# పోలీసు వాహనాలే శాఖ ప్రతిష్ఠకు అద్దం.. నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు

- **జిల్లాలో పెట్రో కార్లు, బ్లూ కోల్ట్స్, గ్లామర్ బైక్‌లను తనిఖీ చేసిన ఎస్పీ సునితారెడ్డి**
- **వాహనాల నిర్వహణకు కొత్త టైర్లు, బ్యాటరీల పంపిణీ**
- **ఉత్తమ డ్రైవర్లకు ప్రోత్సాహకాలు..**
- **నిర్లక్ష్యంపై కఠిన చర్యల హెచ్చరిక**

**వనపర్తి,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

పోలీసు శాఖపై ప్రజలకు ఏర్పడే తొలి అభిప్రాయాన్ని సిబ్బంది క్రమశిక్షణతో పాటు వారు వినియోగించే ప్రభుత్వ వాహనాల నిర్వహణ కూడా ప్రతిబింబిస్తుందని జిల్లా ఎస్పీ సునితా రెడ్డి పేర్కొన్నారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం అత్యవసర పరిస్థితుల్లో పరుగులు తీసే పోలీసు వాహనాలు ఎల్లప్పుడూ అత్యుత్తమ స్థితిలో ఉండేలా చూడటం ప్రతి పోలీసు ఉద్యోగి బాధ్యత అని స్పష్టం చేశారు.

మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పెట్రో కార్లు, బ్లూ కోల్ట్స్ వాహనాలతో పాటు స్పెషల్ బ్రాంచ్, సీసీఎస్ సిబ్బంది వినియోగిస్తున్న గ్లామర్ ద్విచక్ర వాహనాలను ఎస్పీ స్వయంగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల బాహ్య, అంతర్గత పరిశుభ్రత, ఇంజిన్ పనితీరు, బ్రేకులు, క్లచ్, కూలెంట్, ఇంజిన్ ఆయిల్, టైర్ల స్థితి, లైట్లు, సైరన్లు, పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం వాహనాల నిర్వహణకు అవసరమైన కొత్త టైర్లు, బ్యాటరీలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వాహనం కేవలం ప్రభుత్వ ఆస్తి మాత్రమే కాదని, పోలీసు శాఖ క్రమశిక్షణకు, సేవా నిబద్ధతకు ప్రతీక అని అన్నారు. ప్రతి డ్రైవర్ తనకు అప్పగించిన వాహనాన్ని స్వంత వాహనం కంటే ఎక్కువ బాధ్యతతో సంరక్షించాలని సూచించారు. పరిశుభ్రత, సకాలంలో సర్వీసింగ్, సాంకేతిక నిర్వహణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు ప్రతి పోలీసు ఉద్యోగి విధిగా భావించాలని పేర్కొన్నారు.



అత్యవసర సేవలు, ఘటనా స్థలాలు, ఎస్కార్ట్ విధులకు వెళ్లే సమయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దేశిత వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. చట్టాన్ని అమలు చేసే పోలీసులే చట్టాన్ని ఆచరించి చూపే ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తి పరిరక్షణ కూడా ప్రజాసేవలో భాగమేనని పేర్కొంటూ, వాహనాలను ఆదర్శంగా నిర్వహించే డ్రైవర్లను శాఖ తరపున ప్రోత్సహిస్తామని, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం అధికారులు అన్ని వాహనాలను తనిఖీ చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు డీఎస్పీ వీరారెడ్డి, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఎస్సైలు మంజునాథ్‌రెడ్డి, నరేష్, పరమేశ్వర్‌రెడ్డి, డీసీఆర్‌బీ ఎస్సై తిరుపతిరెడ్డి, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







## భూగర్భ జలాల పెంపునకు 'జలసిరి' దోహదం

- వ్యవసాయ గుంటలను సద్వినియోగం చేసుకోవాలి

**మొయినాబాద్, జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

పంట పొలాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడంలో 'జలసిరి' పథకం కింద నిర్మిస్తున్న వ్యవసాయ గుంటలు (ఫార్మ్ పాండ్స్) ఎంతో దోహదపడతాయని ఏపీఎల్బీ అధికారిణి డాక్టర్ కె. కొప్పిశెట్టి కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వి. సురేష్ మోహన్ తెలిపారు. మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామపంచాయతీలో 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫార్మ్ పాండ్ ప్రారంభోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వర్షపు నీటిని వ్యర్థంగా పోనివ్వకుండా నిల్వ చేసుకోవడం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు సాగు నీటి ఇబ్బందులు తొలిగిపోతాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు నీటి సంరక్షణ పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. హిమబిందు, నాగిరెడ్డిగూడ గ్రామ సర్పంచ్ కీసర పద్మ సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర జైపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణే ధ్యేయం

- చేవెళ్ల సీఐ నరేందర్ రెడ్డి
- శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తారు
- సీఐని కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**చేవెళ్ల మొయినాబాద్, ఆశ్వి అప్డేట్స్:**

పోలీసు వ్యవస్థ నిరంతరం ప్రజల భద్రత కోసమే పనిచేస్తుందని, మండలంలో నేరాల నియంత్రణే తమ ప్రధాన ధ్యేయమని చేవెళ్ల నూతన సీఐ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. చేవెళ్ల సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మండలంలో నేర రహిత వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రజా సంఘాలు, స్థానిక ప్రజలు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేగారి ప్రభాకర్, జిల్లా కోశాధికారి ఎంజాల వినోద్ కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షుడు మల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, కావలి లక్ష్మీనారాయణ, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఊరెళ్లలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

- పుష్పగిరి ఐ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహణ
- సద్వినియోగం చేసుకోవాలి

**చేవెళ్ల, జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

పుష్పగిరి ఐ ఫౌండేషన్ సహకారంతో చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామం, మొండ్యాగు వార్డులోని మైనార్టీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం (జులై 29న) ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎం.డీ. అబ్దుల్ ఘని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కొనసాగుతుందన్నారు. శిబిరంలో పుష్పగిరి ఐ ఫౌండేషన్‌కు చెందిన నిపుణులైన నేత్ర వైద్యులచే నాణ్యమైన కంటి పరీక్షలు, ఉచిత సలహాలు అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి సర్జరీలు (ఆపరేషన్లు) కూడా చేయనున్నట్లు పేర్కొన్నారు. మెరుగైన చూపు కోసం సరసమైన పరిష్కారాలను సూచిస్తారని తెలిపారు.
గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 99494 64672 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## క్రషర్ మిల్లును వెంటనే నిలిపివేయాలి

- ఎలిమినేటి జంగారెడ్డి

**వలిగొండ జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

యాదాద్రి భువనగిరి వలిగొండ కేంద్రంలో నిపహిల్వాన్ పూర్ గ్రామం లో రైతులు తమ ప్రాంతంలో ప్రతిపాదిత క్రషర్ మిల్లు ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి డిమాండ్ చేశారు. మరియు క్రషర్ మిల్లు ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం పెరిగి, వ్యవసాయ భూములు, పంటలు, భూగర్భ జలాలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని క్రషర్ మిల్లు అనుమతులను ఇవ్వకూడదని రైతుల సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి ఎమ్మార్వో కి వలిగొండ మైనింగ్ డిపార్ట్మెంట్ అధికారికి తదుపరి వినతిపత్రాన్ని పహిల్వాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారికి గ్రామ రైతులు తదితరులు అందజేశారు.



# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం

- ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఉద్యానవన & పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్
- కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ తోటల క్షేత్రస్థాయి పరిశీలన.. రైతులకు శాస్త్రీయ సాగుపై కీలక సూచనలు..
- హకీంపేట్ సమీపంలో ఏర్పాటు కానున్న ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో మరిన్ని ప్రయోజనాలు

**వికారాబాద్ జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

వికారాబాద్ జిల్లా ఉద్యానవన & పట్టు పరిశ్రమల అధికారి శ్రీ ఎం.ఏ. సత్తార్ కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగు పరిస్థితులను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు శ్రీ వెంకటరాములు గౌడ్, శ్రీ పోలేపల్లి వెంకట్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించి పంట పెరుగుదల, నిర్వహణ, నీటి వసతి, ఎరువుల వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై ఆయిల్ పామ్ సాగులో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ మార్కెట్ అవకాశాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి ఎం.ఏ. సత్తార్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే అత్యంత లాభదాయకమైన వాణిజ్య పంటల్లో ఒకటిగా నిలుస్తోందని పేర్కొన్నారు. సరైన నిర్వహణ, సమయానుకూలంగా ఎరువుల వినియోగం, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు, సమర్థవంతమైన నీటి యాజమాన్యం, పురుగు-తెగుళ్ల నివారణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.

రైతులు ప్రతి దశలో ఉద్యానవన శాఖ అధికారుల సలహాలను పాటిస్తూ సాగు చేపడితే పెట్టుబడికి తగిన లాభాలు పొందవచ్చని ఆయన సూచించారు. తోటల్లో కలుపు నియంత్రణ, సేంద్రియ ఎరువుల వినియోగం, సమతుల్య పోషకాలు అందించడం ద్వారా మొక్కల ఎదుగుదల మరింత మెరుగుపడుతుందని వివరించారు.

నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో రైతులు తప్పనిసరిగా ఫార్మ్ పాండ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సత్తార్ సూచించారు. ప్రభుత్వం ఈ పథకానికి సబ్సిడీ అందిస్తున్నందున రైతులు దానిని వినియోగించుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చన్నారు. వేసవికాలంలో కూడా పంటకు అవసరమైన నీటిని అందించడం ద్వారా దిగుబడుల్లో ఎలాంటి తగ్గుదల రాకుండా చూసుకోవచ్చని తెలిపారు.

బోర్‌వెల్ ఆధారంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం సంవత్సరానికి ₹ 4,200 ప్రోత్సాహకం అందజేస్తోందని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రోత్సాహకాలను రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.




ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు వివిధ వర్గాల రైతులకు భారీ సబ్సిడీలు అందిస్తోందని పేర్కొంటూ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీ రైతులకు 80 శాతం, ఓసీ రైతులకు 70 శాతం సబ్సిడీ లభిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హకీంపేట్ సమీపంలో ఏర్పాటు కానున్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పండించిన గెలలను దూర ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితి ఉండగా, ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిన తర్వాత సమీపంలోనే విక్రయించే అవకాశం లభిస్తుందని చెప్పారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు పంట సకాలంలో కొనుగోలు కావడం, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం రైతులకు స్థిరమైన ఆదాయం లభించడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

ఆయిల్ పామ్ సాగు రాష్ట్రంలో భవిష్యత్‌లో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న సత్తార్, రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకుని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది, ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు. రైతులు పంట సాగుకు సంబంధించిన పలు సందేహాలను జిల్లా ఉద్యానవన అధికారిని అడిగి నివృత్తి చేసుకున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక సూచనలు, నిర్వహణ విధానాలు, ప్రభుత్వ పథకాల వివరాలను రైతులకు వివరించారు. దీంతో రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.



## విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణి చేసిన కౌన్సిలర్ జహంగీర్

- ఎస్సీ బాలికల పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**జహీరాబాద్ జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

తమ వార్డులో భాగమైన ఎస్సి వసతి గృహంలోని విద్యార్థినిలకు నోట్ బుక్కులు ఇతర స్టడీ మెటీరియల్ అందించాలనే ఉద్దేశంతో నోట్ బుక్కులను పంపిణి చెయ్యడం జరిగిందనీ 17 వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ జహంగిర్ అన్నారు. మంగళవారం నాడు పట్టణంలోని 17 వ వార్డులో భాగమైన ఎస్సి బాలికల వసతి గృహంలో స్థానిక కౌన్సిలర్ విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ చిన్నతనంలో సరైన వసతులు, సౌకర్యాలు లేక ఎంతోమంది చదువుకు దూరం అయ్యారని, మరిన కలనుగుణంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమలు కొనసాగుతాయని కౌన్సిలర్ జహంగీర్ అన్నారు.

## కోడి చర్ల ఫీడర్ పై కొత్త విసిపి ప్రారంభం

- మెరుగైన విద్యుత్ సరఫరా కొత్త పరికరం

**నిజామాబాద్ జిల్లా జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

పోతంగల్ మండల్ కేంద్రంలో కొడిచర్ల గ్రామంలోని ఫీడర్ పై విద్యుత్ పరిధిలోని 33/11 కె.వి కల్లూరు సబ్స్టేషన్ లో కొటిచర్ల ఫైటర్స్ కొత్తగా విసిపిని బోధన్ డిఐ ఎండి ముక్తార్ మంగళవారం చార్జ్ చేశారు ఈ కొత్త విసిబి ఏర్పాటుతో కోచర్ల ఫీడర్ పై విద్యుత్ సరఫరా మరింత మెరుగుగా ఉంటుందని సాంకేతిక సమస్యలు తొలగిపోతాయని పెద్దరాయాలు తగ్గుతాయని డి ఈ ముక్తా అన్నారు ఆయన వెంట రుదులు రెడీ నవీన్ రెడ్డి ఏఈ రాజేశ్వర్ లైన్మెన్ గణేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య
- మండల కార్యదర్శి సిర్పంగి స్వామి

**వలిగొండ జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిప్యూటీ తహసిల్దార్ పల్లవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరతతో పాటు మౌలిక సదుపాయాల లేమి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వలిగొండ పీహెచ్సీని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి 24 గంటల వైద్య సేవలు అందించాలని, వేములకొండ పీహెచ్సీకి కొత్త ప్రహరీ గోడ నిర్మించాలని, వేలువర్తి పీహెచ్సీకి రెగ్యులర్ డాక్టర్ను నియమించి గెజిటెడ్ హోదా కల్పించాలని, వర్కట్పల్లి పీహెచ్సీకి రెండో మెడికల్ ఆఫీసర్ను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే పులిగిల్ల, రెడ్లరేపాక పల్లె దవాఖానాలకు కొత్త భవనాలు నిర్మించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, మండలంలోని అన్ని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూర శ్రీనివాస్, మొగిలిపాక గోపాల్, గాజుల ఆంజనేయులు, గర్దాసు నరసింహ,కొండూరు సత్తయ్య, ఉండ్రాటి పాపయ్య పాల్గొన్నారు.



## డబ్బును నీళ్లలా ఖర్చు పెట్టడం కాదు నీళ్లను డబ్బులా పొదుపుగా ఖర్చు పెట్టాలి

- నీటి సంరక్షణ కోసం గ్రామస్తులందరూ బాధ్యతగా వ్యవహరించాలి
- నీటి సంరక్షణ కోసం మహిళా సంఘాలు ప్రత్యేక దృష్టి సారించాలి
- పోతంగల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్

**కోటగిరి,జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

ఇకపై ప్రజలు డబ్బులు నీళ్లలా ఖర్చు పెట్టడం కాకుండా నీళ్లను డబ్బుల పొదుపుగా ఖర్చు పెట్టాలని సుంకిని సర్పంచ్ పోతంగల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్ సుంకిని గ్రామ ప్రజలకు సూచించారు. సుంకిని గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ షాజీ పటేల్ అధ్యక్షతన జలసిరి కార్యక్రమం పై ప్రత్యేక గ్రామసభ, మహిళల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షాజీ పటేల్ మాట్లాడుతూ అందరూ డబ్బును నీళ్లలాగా ఖర్చు పెడతారని చెప్పడాన్ని ఇక మానేసి నీళ్లను డబ్బు లాగా పొదుపుగా వాడుకోవడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని కోరారు. మనం నీటిని సంరక్షిస్తేనే భవిష్యత్తు తరాలకు మనుగడ ఉంటుందని ఆయన అన్నారు. నీటి సంరక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జలసిరి కార్యక్రమాన్ని గ్రామాల్లో నూటికి నూరు శాతం అమలు చేయాలని కోరారు. నీటి సంరక్షణలో మహిళా సంఘాలు ప్రత్యేక చొరవ చూపాలని గ్రామ ప్రజలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో చైతన్య పరిచి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని, కాలనీలో కమ్యూనిటీ సో పిట్, పొలాల్లో నీటి నిలువ కుంట ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందుకు ప్రభుత్వం 6000, 13000, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని చెప్పారు. నీటి సంరక్షణ కోసం గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి బాధ్యతాయుతంగా వ్యవహరించి భవిష్యత్తు తరాల కోసం నీటి నిల్వలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు,జిపి సెక్రెటరీ ఉమాకాంత్,ఉపసర్పంచ్ చంద్రకాంత్,వార్డు సభ్యులు మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఆఖరి రోజు ఘనంగా ముత్యాలమ్మ తల్లి సంబరాలు

**భద్రాచలం,జూలై28 ఆశ్వి అప్డేట్స్:**

చర్ల మండలం లింగాపురంపాడు గ్రామంలో గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి వార్షిక సంబరాలలో భాగంగా ఈరోజు ఆఖరి రోజు సందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మూడు రోజుల పాటు ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. మంచినీళ్ళ బిందెలతో భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. గ్రామ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో పూజలలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు అల్లం దాసు, సాదం లోకనాథం,అడబాల సత్యనారాయణ,ముత్యాల రాణి,మేడిచర్ల సత్యనారాయణ,వేములపల్లి ప్రవీణ్,పున్నం వెంకటరమణ, పంజా రాజు,సాదం యుగంధర్, సాయి,పరిటాల సంతోష్, కాకర్ల సత్యేంద్ర కుమార్, ముత్యాల చరణ్ తేజ,కాకర్ల సంతోష్ కుమార్,ముత్యాల సంపత్ కుమార్,సాదం శ్రీనివాస్ శీలం శ్రీనివాస్,కుక్కల చంటిబాబు,కర్ల లక్ష్మణరావు, పూజారి కృష్ణ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న కుటుంబనికి అండగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్ ఆర్థిక సహాయం

**కోటగిరి జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

స్థానిక కోటగిరి మండల కేంద్రానికి చెందిన పాల సావిత్రి 19 వ తేదీనాడు నిజామాబాద్ నుండి కోటగిరి కి బైక్ పై వస్తున్న తరుణంలో మోస్రా దగ్గర మినీ వ్యాన్ వారిని వెనకాల నుండి గుద్ది వేయడంతో తీవ్ర గాయలపలైనారు.హుటా హుటిన అక్కడ ఉన్న స్థానికులు అంబులెన్సు కి కాల్ చేసి వారిని నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. గాయాలు ఎక్కవ ఉండడంతో మళ్ళీ నిజామాబాద్ లోని ప్రైవేట్ హోప్ హస్పెటల్ కి ఇద్దరిని తరలించి అడ్మిట్ చేయడం జరిగింది.డాక్టర్లు చికిత్స అందించారు.అప్పటికే 2 లక్షల వరకు ఖర్చులు కావడం తో హాస్పెటల్ లో ఖర్చులకు వారి స్థోమత సరిపోకపోవడం తో స్థానికులు ఫోన్ పే ల ద్వారా డొనేషన్స్ చేయడం కొంచెం ఊరటని ఇచ్చింది. ఇంతోలో మళ్ళీ ఆర్థికం కోసం స్వచ్చంద సేవ నాయకులు డాక్టర్ సీతలే రమేష్ కి సమాచారం ఇవ్వడంతో డాక్టర్ సీతలే రమేష్ అయన వాట్సాప్ స్టేటస్లో విషయాన్నీ పెట్టి ఫోన్ పే ల ద్వారా 24000/ రూపాయలు సమీకరించడం జరిగింది.ఇంతలో పాల సావిత్రి చికిత్స పొందుతు ఈ నేల 26 నాడు చనిపోవడంతో ఆమె వైద్యం కోసం సమాకూర్చిన డబ్బు మొత్తాన్ని సావిత్రి కుటుంబ సభ్యులైన ఆమె భర్త పాల పోశెట్టి అయన పిల్లలకు ఈ ఆర్థికన్ని అందజేయడం జరిగింది. పాల సావిత్రి కుటుంబ సభ్యులు డాక్టర్ సీతలే రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పందిముక్కుల సాయిలు,దాత్తు పటేల్,సున్నం రాజు,సుధాకర్ రెడ్డి మరియు పాల పోశెట్టి అయన కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.



## జైపాల్ రెడ్డి ఆశయాలే భావితరాలకు మార్గదర్శకం

- జిల్లెల చిన్నారెడ్డి
- ఏడవ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద నివాళి
- దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేతగా కొనియాడిన చిన్నారెడ్డి

**వనపర్తి,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

భారత రాజకీయాల్లో విలువలకు, నిష్కళంక ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఉన్న జైపాల్ రెడ్డి సమాధి వద్ద పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి తో తనకు ఉన్న అనుబంధాన్ని చిన్నారెడ్డి స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు దేశ రాజకీయాల ప్రగతికి జైపాల్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ సంప్రదాయాల పరిరక్షణలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించిన జైపాల్ రెడ్డి తన మేధస్సు, వాక్చాతుర్యం, రాజకీయ నిబద్ధతతో దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, విలువలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని చెప్పారు.

జైపాల్ రెడ్డి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అవుతుందని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు.



# తిమ్మాయిపల్లిని సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిలో సత్తా చాటుతాం.

- 5 వార్డులలో మురుగు కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం.
- వర్షాకాలం రిత్యా ప్రతివార్డులో పరిశుభ్రత పాటించాలి.
- గ్రామ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని నిధులు కోడతాం,
- గ్రామ సభలో సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి.

**యాలాల జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

యాలాల మండలంలోని తిమ్మాయి పల్లి గ్రామపంచాయతీ గ్రామసభ మంగళవారం వంగ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి నిర్వహించారు.ఈ గ్రామసభలో సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ఉన్నారు. సభలో గ్రామ అభివృద్ధి పై చర్చ జరిపారు. రక్షిత తాగునీరు,దృష్టి విద్యుత్తు, మురుగు కాలువల నిర్మాణం, విద్య, వైద్యం వంటి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలో ఐదు వార్డులలో మురుగు కాలువల కొరత ఉన్నందున ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వర్షాకాలం రిత్యా పరిసరాల పరిశుభ్రత అందరం పాటించేలా



జాగ్రత్త వహించాలి అన్నారు. తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీని సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిలో సత్తా చాటుతామని సర్పంచ్ పేర్కొన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి నిధులు కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఉప సర్పంచ్ కొత్తింటి నర్సిములు ,వార్డు సభ్యులు లగచర్ల రాములు తో పాటు పాలకవర్గం పాల్గొన్నారు.

## పరామర్శలతో మానవీయత చాటిన నిరంజన్ రెడ్డి

- పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి ధైర్యం
- పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తికి ఘన నివాళి

**వనపర్తి,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**





మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం నాయకుల కుటుంబాలను పరామర్శిస్తూ మానవీయతను చాటుకున్నారు.

ఇటీవల గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో ఆయన సతీమణి పెద్ది స్వప్న, కుమారుడు, కుమార్తెతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ ఇటీవల మృతిచెందడంతో, ఆమె స్వగ్రామం షాబాద్‌కు వెళ్లిన నిరంజన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్నం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రులు

- రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

**షాబాద్,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

మాతృవియోగంలో ఉన్న పట్నం కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్,లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లు షాబాద్‌లోని మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి నివాసానికి చేరుకుని రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు సునీతా రెడ్డి, నీరజా రెడ్డి, స్మృతి రెడ్డి, పుల్ల నర్మదా రెడ్డి తదితరులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, గత వారం నిమ్స్ ఆస్పత్రిలో రుక్కమ్మను పరామర్శించినప్పుడు ఆమె ఎంతో ఉత్సాహంగా మాట్లాడారని గుర్తు చేసుకున్నారు. ఆమె మరణం బాధాకరమని పేర్కొంటూ, రుక్కమ్మ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి,ధర్మారెడ్డి,మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, డీసీసీబీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్,కొలను కృష్ణారెడ్డి,మాజీ జెడ్పీటీసీలు మహిపాల్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ వేద హై స్కూల్ లో బోనాల పండుగ

- పోతరాజు వేషధారణ,బోనాలతో అలరించిన చిన్నారులు
- ఆకట్టుకున్న డ్యాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలు

**కోటగిరి,జులై 28 ఆశ్వి అప్డేట్స్:**

కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం శ్రీ వేద హై స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు బోనం ఎత్తుకొని గ్రామంలోని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణ, డాన్సులతో అందరిని అలరించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు బోనాల పండుగను నిర్వహించారు. విద్యార్థుల వేషాధారణలు ప్రతి ఒకరిని అలరించాయి. గ్రామంలోని అన్ని గ్రామదేవతలకు ఒడి బియ్యం పోసి చీరసారెలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేద పాఠశాల డైరెక్టర్ తేల్ల రవికుమార్, కరస్పాండెంట్ అక్షర, ఉపాధ్యాయ బృందం చంద్రకళ,సంగీత,సుప్రియ, పూజ,సావిత్రి,గంగాసాగరి, సంగీత,సువర్ణ,అశ్విని,సాయి పవన్,సాయినాథ్,రాము, నాగరాజు,భీమ్రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ లక్ష్మీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి

**షాబాద్,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ రెడ్డిని రుద్రారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి అభినందించారు. ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసింగ్ సేవలు అందించడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని గుర్రాల విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన షాబాద్ మండల విభజన విభాగం అధ్యక్షుడు బండ అజయ్ కుమార్,తిరుపతి రెడ్డి, ఆనంద్,బండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం

- - రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత
- - మంబాపూర్ ఉప్పరి నర్సమ్మకు ఆర్థిక చేయూత
- - కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఎల్ఓసీ అందజేత
- - ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- - అర్హులు సీఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవాలి
- - పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి, కోట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ సాయిని నారాయణ రెడ్డి,

**పెద్దేముల్,జూలై 28 ఆశ్వి అప్డేట్స్:**

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పట్ల ఓ వరంలా మారిందని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి,కోట్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సాయిని నారాయణ రెడ్డి లు అన్నారు.ఈ మేరకు మంగళవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి నర్సమ్మ బ్రెయిన్ సర్జరీ కోసం మంజూరైన రూ.2 లక్షల 50 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సాయిని నారాయణ రెడ్డి లు మాట్లాడుతూ, పేదలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,ఆయన చొరవతోనే నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరవుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి,మంబాపూర్ మాజీ సర్పంచ్ ఆర్.శ్రావణ్ కుమార్,ఇందూరు కుర్వ బాలు తదితరులు పాల్గొన్నారు.



# జామాకుతో ఇన్ని ప్రయోజనాలా!



జామ పండ్లు... గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో విరివిగా లభించే ఈ పండ్లంటే అందరికీ ఇష్టమే... అయితే జామ పండ్లను ఇష్టంగా తినే వాళ్లు ఆకులను మాత్రం ఎవరూ పట్టించుకోరు.. అదేంటి ఆకులను ఎవరైనా తింటారా? అని నవ్వుకోకండి. ఈ జామ ఆకుల్లో ఎన్నో ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. మరెన్నో ఔషధ గుణాలున్నాయి, జామ ఆకులు అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. వైద్యం లక్షణాలను బట్టి సాంప్రదాయ వైద్యంలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. జామ ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణక్రియకు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని మెరుగుపరచడానికి, జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడతాయి. మరి ఇలాంటి ఎన్నో ఆరోగ్య రహస్యాలను దాచుకున్న జామ ఆకుల గురించి తెలుసుకోండి....

విటమిన్లు: జామ ఆకుల్లో విటమిన్లు సి, ఎ ఉన్నాయి. విటమిన్ సి వ్యాధులతో పోరాడటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. విటమిన్ ఎ కళ్లు, చర్మాన్ని రక్షిస్తుంది.

ఖనిజాలు: ఈ ఆకులు పొటాషియం వంటి అవసరమైన ఖనిజాలను అందిస్తాయి. పొటాషియం గుండెకు మంచిది. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు: జామ ఆకులు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ అని పిలిచే హానికరమైన పదార్థాల నుంచి రక్షిస్తాయి.



## జామ ఆకుల పది ఆరోగ్య ప్రయోజనాలు

**1. జీర్ణ ఆరోగ్యం:**
జామ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్నాయి, ఇవి పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాటి అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియకు సహాయపడుతుంది, మలాన్ని మృదువుగా చేసి మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన జీర్ణవ్యవస్థను పెంపొందిస్తుంది.

**2. బ్లడ్ షుగర్ లెవెల్:**
షుగర్ వ్యాధి ఉన్నవారికి లేదా ముప్పు ఉన్న వారికి జామ ఆకులు మంచివి. ఇది గ్లూకోజ్ స్థాయిలను స్థిరీకరిస్తుంది. భోజనం తర్వాత రక్తంలో చక్కెరలో పెద్ద స్పైక్‌లను నివారిస్తుంది.

**3. రోగ నిరోధక వ్యవస్థ మెరుగు:**
జామ ఆకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శరీరం రక్షణ విధానాలను పెంచడం ద్వారా, అవి వ్యాధులు, ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి, ఆరోగ్యంగా ఉంచుతాయి.

**4. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**
జామ ఆకులలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి హానికరమైన ఫ్రీ రాడికల్‌స్‌ను తటస్థీకరిస్తాయి. ఇది క్యాన్సర్‌కు దారితీసే కణాల నష్టం మరియు ఉత్పరివర్తనాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రెగ్యులర్ వినియోగం కొన్ని రకాల క్యాన్సర్ల నుండి రక్షణను అందిస్తుంది.

**5. గుండెను పదిలం:**
జామ ఆకులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను మెరుగుపరిచి గుండె ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుంది. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**6. కంటి చూపుకు మంచిది:**
జామ ఆకులలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది, ఇది మంచి కంటి చూపుకు అవసరం. ఈ ఆకులను తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దృష్టిని పదునుగా చేస్తుంది. కంటి సంబంధిత సమస్యల నుంచి రక్షిస్తుంది.

**7. యాంటీ స్ట్రెస్ ఏజెంట్:**
జామ ఆకులు ఒత్తిడిని తగ్గించే గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఆందోళనను తగ్గించడంలో, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో సహాయపడతాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో ప్రశాంతంగా, రిలాక్స్‌గా ఉండటానికి అవి సహాయపడతాయి.

**8. బరువు తగ్గుతారు:**
జామ ఆకులు జీవక్రియను పెంచుతాయి, బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.ఇవి కేలరీలను సమర్థవంతంగా బర్న్ చేస్తాయి. బరువు తగ్గించే ప్రయత్నాలకు అదనపు ప్రయోజనకంగా ఉంటాయి.

**9. ఋతుస్రావం నొప్పి తగ్గిస్తాయి**
జామ ఆకులు ఋతు స్రావం నొప్పిని, అసౌకర్యానికి ఉపశమనం కలిగిస్తాయి. మహిళలకు తిమ్మిరిని తగ్గించగలవు. పీరియడ్స్ సక్రమంగా వచ్చేలా ఉపయోగపడతాయి.

**10. జుట్టు, చర్మానికి మేలు:**
జామ ఆకులలో యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇవి మొటిమలను తగ్గేంచేందుకు సహాయపడతాయి. అలాగే చర్మాన్ని బిగుతుగా ఉంచడం ద్వారా, ముడతల రూపాన్ని తగ్గించేందుకు పని చేస్తాయి. ఈ ఆకులు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, అలాగే జుట్టు ఆరోగ్యాన్ని రక్షిస్తాయి.

జామ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తున్నా... అలెర్జీలు ఉన్న వారు, చర్మం సున్నితంగా ఉన్న వారు, ఏవైనా మందులు వాడుతున్న వారు వీటిని వాడటంలో తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి.





# 'డీప్ ఫ్రై'లతో డేంజర్!

రోజూవారీ ఆహారంలో భాగంగా చాలా ఇళ్లల్లో ఫ్రైలకు అధిక ప్రాధానత్య ఇస్తుంటారు. పప్పులు.. కూరలు.. మాంసాలు మామూలుగా వండుకు తింటే బాగానే ఉంటుంది. కానీ మరగకాగిన నూనెల్లో వేయించుకు తింటే అది ఎంతమాత్రం మంచిది కాదని వైద్యులు, ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి లంచ్‌లో అయినా డిన్నర్‌లో అయినా కర్రీతో పాటు పక్కన ఫ్రై ఐటెమ్స్ ఉండాల్సిందే. కమ్మగా కరకరలాడుతూ.. కాస్త కారంకారంగా ఉండే ఫ్రైలు ఎవరికైనా నచ్చేస్తాయి.అలాగే ఈ ఫ్రైలను ఫాస్ట్ గా వండేయొచ్చు. పెద్ద ఖర్చు అవ్వదు. పైగా అంతా ఇష్టంగా తింటారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా హోటళ్లలో, ఫాస్‌ట్‌ఫుడ్ సెంటర్లలో ఈ ఫ్రైడ్ ఐటెమ్స్ దే హవా! అలూ చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్.. ఫ్రైడ్ ఫిష్.. చికెన్ స్ట్రిప్స్.. చీజ్ స్టిక్స్.. రుచి విషయంలో వీటి గురించి మరో ఆలోచనే అక్కర్లేదు. కానీ బాగా మరగకాగిన నూనెలో ముంచి తీసే వాటితో ఎన్నో నష్టాలున్నాయ్...



**క్యాలరీల టెన్షన్...**

ఫ్రై చేసిన వంటకాల నుంచి వచ్చే క్యాలరీలు చాలా ఎక్కువ. ఎందుకంటే ముక్కలను వేడివేడి నూనెలో ముంచి తీసినప్పుడు వాటిలో ఉండే నీరంతా ఆవిరైపోతుంది, ఇదే సమయంలో అవి నూనెను బాగా పీల్చుకుంటాయి. నూనె వంటి కొవ్వుల నుంచి మనకు అందే క్యాలరీలు చాలా చాలా ఎక్కువ. అందుకే ఉడికించటం, నిప్పుల మీద కాల్చటం వంటి పద్ధతుల్లో వండిన వాటికంటే నూనెలో ఫ్రై చేసిన వాటి నుంచి మనకు ఎక్కువ క్యాలరీలు అందుతాయి.

చిన్న ఉదాహరణ చూద్దాం. 100 గ్రాముల ఆలూ ముక్కలను ఉడికించామనుకోండి... దాన్నుంచి మనకు దాదాపు 93 క్యాలరీల శక్తి అందుతుంది, కొవ్వు పెద్దగా ఉండదు. అదే ఆలూ ముక్కలను వేడివేడి నూనెలో వేసి బాగా కరకరలాడేలా వేయించామనుకోండి.. వాటి నుంచి దాదాపుగా 17 గ్రాముల కొవ్వు, 319 క్యాలరీల శక్తి అందుతాయి. అలాగే 100 గ్రాముల చేప ముక్కలను ఉడికిస్తే వాటి నుంచి 105 క్యాలరీల శక్తి, 1 గ్రాము కొవ్వు మాత్రమే అందుతాయి. అదే చేప ముక్కలను నూనెలో వేయిస్తే 232 క్యాలరీల శక్తి, 12 గ్రాముల వరకూ కొవ్వు అందుతాయి. కాబట్టి మనం వండే పద్ధతి వల్ల కొవ్వు, క్యాలరీలు పెరిగిపోతాయని, తరచూ ఫ్రైలను తింటుంటే దీని వల్ల ఊబకాయం, మధుమేహం వంటి చాలా రకాల సమస్యలు పొంచి ఉంటాయని గుర్తించాలి.

**రోగాలనూ రుచి చూడాల్సిందే!**

గుండె జబ్బులు: ఫ్రైడ్ ఐటెమ్స్ ని ఎంత ఎక్కువ తింటుంటే గుండె జబ్బుల ముప్పు అంత ఎక్కువగా పెరుగుతోందని ఇటీవలి కాలంలో జరిగిన రెండు అతి పెద్ద అధ్యయనాల్లో గుర్తించారు. తరచూ వేపుళ్లు తింటున్న వారిలో హైబీపీ సమస్య ఎక్కువగా ఉంటోంది, మరోవైపు మంచి కొలెస్ట్రాల్ స్థాయులు ఉండాల్సినంత ఉండటం లేదు. ఈ రెండూ గుండె జబ్బుల ముప్పును పెంచుతున్నాయి.

మధుమేహం: ఫ్రైడ్ ఐటెమ్స్ వారానికి ఒకసారి తింటున్న వారితో పోలిస్తే.. వారానికి 46 సార్లు తింటున్న వారిలో మధుమేహం వచ్చే ముప్పు 39% అధికంగా ఉంటోంది. వాటిలో ఉండే ట్రాన్స్ ఫ్యాట్స్ తరహా కొవ్వుల వల్ల బరువు పెరగటంతో పాటు ఆకలిని నియంత్రించే హార్మోన్లు కూడా అస్తవ్యస్తమైపోతున్నాయని, ఇది మధుమేహం, ఊబకాయాలకు దారి తీస్తోందని గుర్తించారు.

క్యాన్సర్లు: వండేప్పుడు ఆహార పదార్థాలను అత్యధిక ఉష్ణోగ్రతల వద్దకు తీసుకెళ్తే అందులో 'ఆక్రిలమైడ్' అనే విషతుల్యమైనది తయారవుతుంది. పొగలొస్తున్న నూనెల్లో వేయించటం, మండే నిప్పుల మీద కాల్చటం, మాడ్చటం వంటి వాటి వల్ల ఈ రసాయనిక చర్య జరుగుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా ఆలుగడ్డల వంటి వాటిలో ఉండే పిండిపదార్థాలు, చక్కెరలు, ఆస్పరాజిన్ అనే అమైనో ఆమ్లం ఇలాంటి వాటన్నింటి మధ్యా రసాయన చర్యలు జరిగి 'ఆక్రిలమైడ్' తయారవుతోంది. ఇది చాలా రకాల క్యాన్సర్లకు కారణమవుతోందని జంతువులపై జరిగిన పలు అధ్యయనాల్లో తేలింది.

**నూనెను మళ్లీ మళ్లీ వేడి చేస్తున్నారా?**

వంట నూనెలను మరగకాచినప్పుడు అధిక ఉష్ణోగ్రతల వద్ద దానిలో రసాయనిక స్వభావం మారిపోయి అవి 'ట్రాన్స్ ఫ్యాట్స్' రకం కొవ్వులుగా మారిపోతాయి. ఈ తరహా కొవ్వులను మన శరీరం తేలికగా అరిగించుకోలేదు. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. బయట ప్యాకెట్లలో దొరికే ఫ్రైడ్ ఐటెమ్స్ తో కూడా ఈ సమస్య తప్పదు. వంట నూనెను మన ఇళ్లలో, హోటళ్లలో కూడా ఒక్కసారి వాడి వదిలేయరు. అవసరమైనప్పుడల్లా మరగకాచి వండుతుంటారు, మళ్లీ దాచుకుంటారు. ఇలా ఒకసారి కాచిన నూనెనే మళ్లీ మళ్లీ వేడి చేయడం వల్ల వాటిలోని ప్రమాదకర ట్రాన్స్ ఫ్యాట్స్ స్థాయి మరింత పెరిగిపోతుందని పరిశోధకులు స్పష్టంగా గుర్తించారు. ఫ్రైలు చేయాలంటే నూనెను విపరీతంగా వేడి చేయ తప్పదు, ఆ నూనెతో అనారోగ్య తప్పవు.

**ఇలా చేస్తే బెటర్..**

ఫ్రైడ్ ఐటెమ్స్ తరచూ తినకుండా ఉండటం మంచిది. వీటిని ఎప్పుడైనా ఓసారి తింటే అంత ప్రమాదం ఏం ఉండదు. ఫాస్ట్ గా అయిపోతాయని, టేస్టీగా ఉంటాయని... ప్రతి కూరగాయని, మాంసాన్ని, దుంపలను నూనెలో ఫ్రై చేయకుండా ఇతర పద్ధతులపై దృష్టి పెట్టాలి. ఉడికించి వండుకోవడం, మామూలు కూరలుగా చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక ఫ్రైలు తినకుండా ఉండలేమంటే ఓవెన్‌లోనో, ఎయిర్ ఫ్రైయర్లలోనో చేసుకుంటే నూనెలో ముంచి తియ్యాల్సిన పని లేకుండానే ముక్కలు కరకరలాడుతూ టేస్టీగా ఉంటాయి.





# వేరుశనగ తింటే.. ఉక్కులా మారడం ఖాయం

వేరుశెనగను చాలా మంది ఇష్టపడతారు. వీటిని అనేక రకాలుగా ఆహారంలో చేర్చుకుంటారు. వర్షా కాలం వచ్చిందంటే చాలా మంది పచ్చి శనగలను కొని వేయించి లేదా ఉడకబెట్టి తింటారు. ఇది రుచికరమైన చిరుతిండి మాత్రమే కాదు ఇందులో ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.ఉడికించిన వేరుశెనగను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. మీ రోజువారీ ఆహారంలో ఉడికించిన వేరుశెనగను చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**పోషకాలు:**
ఉడికించిన వేరుశెనగలో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, వివిధ విటమిన్లు, ఖనిజాలతో సహా శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. ఇది మీ మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైనది.

**ఆరోగ్యకరమైన కొవ్వు:**
వేరుశెనగలో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కొవ్వులని వైద్యులు చెబుతున్నారు. వీటిని పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:**
ఉడికించిన పప్పులో రెస్వెరాట్రాల్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఆక్సీకరణ ఒత్తిడి, వాపు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.

**బరువు విషయానికొస్తే:**
వేరుశెనగలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇందులో ఉండే అధిక ప్రొటీన్లు, ఫైబర్ కంటెంట్ కడుపు నిండుగా ఉంచి ఆకలిని నివారిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకుంటే, మీ ఆహారం సమతుల్యంగా ఉంటుంది. మీ బరువు పెరగదు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**
ఉడికించిన వేరుశెనగలో ఉండే ఫైబర్ కంటెంట్ చక్కెర శోషణను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ముఖ్యంగా షుగర్ సమస్యలతో బాధపడేవారికి ఉడికించిన అన్నం మంచి ఆహారంగా మారుతుంది.

**మానసిక ఆరోగ్యం:**
ఉడికించిన వేరుశెనగలో మెదడు ఆరోగ్యానికి అవసరమైన ఫోలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి నాడీ వ్యవస్థకు సహాయపడతాయి.అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తాయి.





# బ్లాక్ కిస్‌మిస్‌లో.. బోలెడు ప్రయోజనాలు

కిస్మిస్‌లు సర్వసాధారణంగా దొరికేవే. అయితే మనలో చాలా మంది బ్లాక్ కిస్మిస్‌లను తీసుకోవడానికి పెద్దగా ఆసక్తి చూపించరు. బ్లాక్ కిస్మిస్‌లతో పోల్చితే బ్రౌన్ కలర్‌లో ఉండే కిస్మిస్‌లను తీసుకోవడానికి మొగ్గు చూపుతుంటారు. అయితే చూడ్డానికి బాలేవని అస్సలు లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ బ్లాక్ కిస్మిస్‌లను ఆహారంలో భాగం చేసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం..

* ప్రస్తుతం ఐరన్ లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్యలు ఎక్కువుతున్నాయి. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కచ్చితంగా బ్లాక్ కిస్మిస్‌లను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో రక్తం పెరగడంలో కిస్మిస్‌లు ఉపయోగపడతాయి.
* ఎముకలు ఆరోగ్యంగా ఉండాలంటే బ్లాక్ కిస్మిస్‌లను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆస్టియోపోరోసిస్‌తో బాధపడేవారికి బ్లాక్ కిస్మిస్ చాలా మంచిది. బ్లాక్ కిస్మిస్‌తో ఎముకలకు బలం చేకూరుతుంది.
* రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ముఖ్యంగా వార్షా కాలంలో వచ్చే ఇన్‌ఫెక్షన్ల బారి నుంచి తప్పించుకోవాలంటే బ్లాక్ కిస్మిస్‌లను తీసుకోవాలని నిపునులు చెబుతున్నారు. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
* గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా నల్ల ఎండు ద్రాక్ష కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో పుష్కలంగా లభించే పొటాషియం, విటమిన్ సి గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి.
వీటిలోని విటమిన్ సి ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
* మలబద్ధకం, పైల్స్ వంటి జీర్ణాశయ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి కూడా బ్లాక్ కిస్మిస్‌లు బాగా ఉపయోగపడతాయని అంటున్నారు. వీటిలోని ఫైబర్ పేగు కదలికను ప్రోత్సహిస్తుంది. కిస్‌మిస్ తింటే.. జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం, పైల్స్ వంటి సమస్యలను దూరం చేస్తుంది.
* బ్లాక్ కిస్మిస్‌లను తీసుకునే విధానంలో కూడా కొన్ని పద్ధతులు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కిస్మిస్‌లను రాత్రంతా నానబెట్టి ఉదయం తీసుకుంటే మరింత మేలు జరుగుతుందని చెబుతున్నారు. నాన బెట్టిన నీటిని తాగడం వల్ల కూడా ఎన్నో రకాల లాభాలు ఉంటాయని అంటున్నారు.





# జుట్టు సమస్యలకు.. పైనాపిల్‌తో చెక్..

పైనాపిల్ రుచికరమైన ఒక పండు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అంతేకాకుండా, మీరు జుట్టు సంరక్షణ కోసం కూడా దీనిని ఉపయోగించవచ్చు. ఇది బ్రోమెలైన్ వంటి ఎంజైమ్ లను కలిగి ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడుతుంది. పైనాపిల్‌ను ఉపయోగించడం ద్వారా మీరు జుట్టు సమస్యల నుండి బయటపడతారు. మీ జుట్టు మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. పైనాపిల్ ను జుట్టుకు అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఒకసారి చూద్దాం.



**చుండ్రు నుండి ఉపశమనం:**
మీరు చుండ్రు సమస్యతో పోరాడుతున్నట్లయితే, పైనాపిల్ వాడకం మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఓ ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.., ఇది సహజ యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, మీరు జుట్టులో పెరిగే ఈస్ట్ నుండి బయటపడవచ్చు. ఇది చుండ్రుకు ప్రధాన కారణం.

**జుట్టు మెరిసిపోతుంది:**
పైనాపిల్‌లో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. దీని ద్వారా జుట్టు సిల్కీగా తయారవుతుంది. ఓ ప్రచురించబడిన ఒక అధ్యయనంలో దీని ద్వారా జుట్టు సహజమైన షైన్ పునరుద్ధ.రించబడుతుందని వెల్లడించింది. పైనాపిల్‌లో ఉండే పోషకాలు పర్యావరణ మూలకాల వల్ల కలిగే నష్టం నుండి జుట్టును రక్షిస్తాయి. ఈ కారణంగా జుట్టు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెరిసేలా కనిపిస్తుంది.

**చిక్కుబడ్డ జుట్టును పరిష్కరించడం:**
వర్షా కాలంలో పెరిగిన తేమ కారణంగా జుట్టు జిగటగా మారుతుంది. దాంతో వెంట్రుకలు సులభంగా చిక్కుకుపోతాయి. అయితే, ఈ సమస్యను అధిగమించడానికి మీరు పైనాపిల్ ఉపయోగించవచ్చు. పైనాపిల్ సహజ మాయిశ్చరైజింగ్ లక్షణాలను కలిగి ఉంది. ఇది జుట్టు మూలాలను హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ఈ లక్షణాల ద్వారా చిక్కుబడ్డ జుట్టు సులభంగా పరిష్కరించబడుతుంది.

**రంగు జుట్టుకు:**
ఈ రోజుల్లో ప్రజలు జుట్టు రంగును ఉపయోగించటానికి ఇష్టపడుతున్నారు. ఇది మంచి రూపాన్ని ఇస్తుంది. అయినప్పటికీ, జుట్టుకు రంగు వేయడానికి రసాయన జుట్టు రంగును ఉపయోగిస్తారు. ఇది చాలా హానికరం. ఈ రంగుల వల్ల కలిగే నష్టాన్ని సరిచేయడానికి మీరు పైనాపిల్‌ను ఉపయోగించవచ్చు. దీని ద్వారా రంగు మసకబారదు.

## వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం

**చర్ల, జూలై 28 ఆశ్వి అప్డేట్స్**

చర్ల మండలంలో మంగళవారం పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఎత్తిపోతల పథకం కింద చర్ల మండలంలోని వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చే ముందు చర్ల మండలంలో ఆదివాసీలు సాగు చేసుకునే 25వేల ఎకరాల పంట భూములకు వద్దిపేట చెక్ డ్యామ్ ద్వారా ఎత్తిపోతల పథకం కింద నీళ్లు అందిస్తానని హామీ ఇచ్చారని కానీ నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మించి ఆదివాసీ రైతులకు నీళ్లు అందించాలని అన్నారు.యావత్తు ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నకు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు అందించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారని, దశాబ్దాలు గడిచిపోతున్న చెక్ డ్యామ్ నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. చర్ల మండలంలో ఉన్న రైతులకు రెండు పంటలకు నీళ్లు అందించే విధంగా పాలకులు ఎత్తిపోతల పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు తీసుకొచ్చి చెక్ డ్యామ్ పనులు మొదలు పెట్టాలని ఆయన అన్నారు. తక్షణమే ఎత్తిపోతల పథకం కింద చర్ల మండలంలో సాగులో ఉన్న 25 వేల ఎకరాలకి సాగు నీరు అందించాలని, ఎమ్మెల్యే మొట్టమొదట ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల చర్ల మండలం లో ఉన్న రైతులందరినీ ఐక్యం చేసుకొని ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ**

**బోనకల్,జూలై 28,ఆశ్వి అప్డేట్స్**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటడం జరిగింది. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం ఎంతో గొప్పదనీ, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత చెట్లు మనకు ప్రాణ వాయువును,నీడ,వర్షాలు,స్వచ్ఛమైన గాలి మరియు పర్యావరణ సమతుల్యతను అందిస్తాయి అందుకే ఒక మనిషి ఒక మొక్క అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం అడవుల నరికివేత వాతావరణ మార్పులు వంటి సమస్యలకు చెట్లు పెంపకం ఒక ముఖ్యమైన పరిష్కారం మనము నాటే ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపద అని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా భావంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు,ఒక మొక్కను నాటి అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. కళాశాల రాజనీతి ఆధ్యాపకులు జోనతాన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్ కి అభినందనలు తెలియజేశారు. లైబ్రరీన్ మోహన్ మాట్లాడుతూ వాలంటీర్స్ తో స్లొగన్స్ ని చెప్పించడం జరిగింది.చెట్లు నాటుదాం ప్రకృతిని కాపాడుదాం,

**పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు**

హరితహారం లక్ష్యాలను విజయవంతం చేయడానికి మనందరం కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, శాంతి ప్రియ, యశోద, యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ,అరుణ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.




## ప్రైవేట్ స్కూల్ బస్సును ఢీకొట్టిన ఆర్టీసీ అద్దె బస్సు

- **జగిత్యాలలో తప్పిన పెను ప్రమాదం..**
- **నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు.. క్షేమంగా బయటపడిన చిన్నారులు**



**జగిత్యాల టౌన్,ఆశ్వి అప్డేట్స్**

జగిత్యాల పట్టణంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. పట్టణంలోని యావర్ రోడ్డులో కాంతి భవన్ సమీపంలో రోడ్డు దాటుతున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును అదే మార్గంలో ప్రయాణిస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి.ప్రైవేట్ పాఠశాల బస్సులో సుమారు 20 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో ఉన్న చిన్నారులు భయంతో ఆందోళనకు గురయ్యారు. స్థానికులు, ప్రయాణికులు వెంటనే స్పందించి విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. వారికి ప్రాథమిక చికిత్స అందించినట్లు తెలిసింది. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకుని చిన్నారుల పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదం కారణంగా కొంతసేపు యావర్ రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యమా, లేక ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పిపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాల బస్సులు విద్యార్థులను తీసుకెళ్లే సమయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్థానికులు సూచిస్తున్నారు.

# టీమిండియాలో కొత్త ముఖం.. వయసు 33.. ఎవరీ సారాంశ్ జైన్?

- **33 ఏళ్ల వయసులో తొలిసారి భారత టెస్టు జట్టుకు ఎంపికైన సారాంశ్ జైన్**
- **శ్రీలంకతో జరగబోయే టెస్టు సిరీస్‌కు సెలక్టర్ల నుంచి పిలుపు**
- **దేశవాళీ క్రికెట్‌లో నిలకడైన ప్రదర్శనతో గుర్తింపు**
- **వాషింగ్టన్ సుందర్ గాయపడటంతో దక్కిన అరుదైన అవకాశం**
- **తుది జట్టులో చోటు కోసం మానవ్ సుతార్‌తో తీవ్ర పోటీ**

**ఆశ్వి అప్డేట్స్**



భారత క్రికెట్‌లో పట్టుదల, నిరంతర శ్రమకు ఫలితం ఎప్పటికైనా దక్కుతుందని మరోసారి రుజువైంది. దాదాపు దశాబ్ద కాలంగా దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా గుర్తింపునకు నోచుకోని మధ్యప్రదేశ్ ఆల్ రౌండర్ సారాంశ్ జైన్, ఎట్టకేలకు 33 ఏళ్ల వయసులో తొలిసారి భారత టెస్టు జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. ఆగస్టులో శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో సెలక్టర్లు అతనికి చోటు కల్పించారు. ఎడమచేతి వాటం బ్యాటింగ్, కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్ బౌలింగ్ చేసే సారాంశ్, టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను తన ఆరాధ్యుడిగా భావిస్తాడు.

**ఎవరీ సారాంశ్ జైన్?**

మధ్యప్రదేశ్‌కు చెందిన సారాంశ్ జైన్ తండ్రి సుబోధ్ జైన్ కూడా మాజీ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్. తండ్రి స్ఫూర్తితో క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సారాంశ్, 2014లోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. అయితే, సుదీర్ఘకాలం పాటు జట్టులో స్థానం కోసం పోరాడాల్సి వచ్చింది. 2022 వరకు కేవలం 8 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడిన అతను, ఆ ఏడాది మధ్యప్రదేశ్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించి వెలుగులోకి వచ్చాడు. నాకౌట్ దశలో 13 వికెట్లు పడగొట్టడమే కాకుండా, ఒక అర్ధ సెంచరీతో జట్టు విజయంలో తన వంతు సహకారం అందించాడు.

ఇక గతేడాది రంజీ సీజన్ అయితే అతని కెరీర్‌లోనే అత్యుత్తమంగా నిలిచింది. బ్యాటింగ్‌లో 57.55 సగటుతో 518 పరుగులు, బౌలింగ్‌లో 20.43 సగటుతో 30 వికెట్లు తీసి ఆల్ రౌండర్‌గా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దీనికి ముందు జరిగిన దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరఫున కేవలం రెండు మ్యాచ్‌లలో 16 వికెట్లు, రెండు అర్ధ సెంచరీలు సాధించి "ప్లేయర్ ఆఫ్ ది సిరీస్" అవార్డును గెలుచుకున్నాడు. సారాంశ్ గత నెలలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు నెట్ బౌలర్‌గా కూడా సేవలందించాడు.

**సెలక్షన్‌కు కారణం ఇదే**

రెగ్యులర్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయంతో తొలి టెస్టుకు దూరం కావడంతో సెలక్టర్లు ప్రత్యామ్నాయం కోసం అన్వేషించారు. శ్రీలంక జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటంతో, ఒక ఆఫ్ స్పిన్నర్ అవసరాన్ని గుర్తించారు. అదే సమయంలో సారాంశ్ జైన్ ఇటీవలే ఇండియాఏ జట్టుతో కలిసి శ్రీలంకలో పర్యటించాడు. అక్కడ తొలి మ్యాచ్‌లో సాధారణంగా రాణించినా, రెండో మ్యాచ్‌లో అజేయంగా 70 పరుగులు చేసి, 6 వికెట్లు పడగొట్టి తన ఎంపికకు మార్గం సుగమం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించి, జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

**అరంగేట్రం చేసే అవకాశాలు**

శ్రీలంక పిచ్‌లపై ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని భారత జట్టు యాజమాన్యం భావిస్తోంది. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ తుది జట్టులో ఉండటం దాదాపు ఖాయం. మూడో స్పిన్నర్ స్థానం కోసం సారాంశ్ జైన్, యువ స్పిన్నర్ మానవ్ సుతార్ మధ్య పోటీ నెలకొంది. ఆఫ్ఘనిస్థాన్‌పై అరంగేట్రంలోనే 7 వికెట్లు తీసి సుతార్ ఆకట్టుకున్నాడు.

అయితే, జట్టులో ఇప్పటికే జడేజా రూపంలో ఒక లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఉన్నందున, మరొకరిని ఆడించేందుకు యాజమాన్యం మొగ్గు చూపకపోవచ్చు. శ్రీలంక బ్యాటింగ్ లైనప్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం సారాంశ్‌కు కలిసొచ్చే అంశం. ఒకవేళ అతను తుది జట్టులో చోటు దక్కించుకుంటే, 1998లో రాబిన్ సింగ్ తర్వాత 33 ఏళ్ల వయసు దాటాక టెస్టు అరంగేట్రం చేసిన మరో భారత క్రికెటర్‌గా అరుదైన ఘనత సాధిస్తాడు.

# ఆ కుర్రాడిది బ్రాడ్‌మన్ టెక్నిక్.. అతడిని ఔట్ చేయడం కష్టం

# వైభవ్‌పై ఊతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు

- **టీమిండియా యువ బ్యాటర్ సూర్యవంశీని డాన్ బ్రాడ్‌మన్‌తో పోల్చిన రాబిన్ ఊతప్ప**
- **బ్రాడ్‌మన్‌లాగే వైభవ్‌ను కూడా ఎల్‌బీడబ్ల్యూ ఔట్ చేయడం చాలా కష్టమని వ్యాఖ్య**
- **బౌలర్లు అతడిపై ఎక్కువగా బాడీలైన్ బౌలింగ్ ప్రయోగిస్తున్నారని విశ్లేషణ**
- **అధిక స్ట్రైక్‌రేట్‌తో ఇదే ఫామ్ కొనసాగిస్తే వైభవ్ ఒక 'అవుట్‌లయర్' అవుతాడని అభిప్రాయం**
- **ధోనీలాగే తన సహజ శైలితో ఆడుతూ వైభవ్ ప్రత్యేకంగా నిలుస్తున్నాడని ప్రశంస**

**ఆశ్వి అప్డేట్స్**





భారత క్రికెట్‌లో ప్రస్తుతం ఓ యువ సంచలనం పేరు మారుమోగిపోతోంది. అతడే వైభవ్ సూర్యవంశీ. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన ఈ టీనేజ్ బ్యాటర్‌పై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఆటగాడు, ఐపీఎల్ విజేత రాబిన్ ఊతప్ప.. వైభవ్ బ్యాటింగ్ శైలిని ఏకంగా క్రికెట్ దిగ్గజం సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్‌తో పోల్చి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడిన ఊతప్ప, వైభవ్ బ్యాటింగ్ టెక్నిక్‌లో బ్రాడ్‌మన్ ఛాయలు కనిపిస్తున్నాయని విశ్లేషించాడు. "బ్రాడ్‌మన్ ఆడుతున్నప్పుడు అతడిని కట్టడి చేసేందుకు బౌలర్లు బాడీలైన్ బౌలింగ్ ప్రయోగించేవారు. ఇప్పుడు వైభవ్ విషయంలోనూ అదే జరుగుతోంది. వీరిద్దరి టెక్నిక్‌లో ఒకేరకమైన పోలిక ఉంది. బ్రాడ్‌మన్‌లాగే వైభవ్‌ను కూడా ఎల్‌బీడబ్ల్యూగా ఔట్ చేయడం దాదాపు అసాధ్యం" అని ఊతప్ప వివరించాడు. వైభవ్ కెరీర్ ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, బౌలర్లు అతడిని ఎదుర్కోవడానికి ఇదే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని పేర్కొన్నాడు.

అయితే, ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని ఊతప్ప అభిప్రాయపడ్డాడు. "బౌలర్లు వైభవ్ బ్యాటింగ్‌కు ఎలా స్పందిస్తారో చూడాలి. ప్రస్తుతానికి అతని ఆట తీరును అందరూ అర్థం చేసుకుంటున్నారు. వైభవ్ తన అద్భుతమైన స్ట్రైక్‌రేట్‌తో పాటు 40లలో బ్యాటింగ్ సగటును కొనసాగించగలిగితే, అతడు కచ్చితంగా ఒక 'అవుట్‌లయర్' (సాధారణ పద్ధతులకు భిన్నంగా అద్భుతంగా రాణించే ఆటగాడు) అవుతాడు" అని అన్నారు.

ఆధునిక క్రికెట్‌లో సాంప్రదాయ పద్ధతులకు భిన్నమైన ఆటగాళ్లు ఎక్కువగా రాణిస్తున్నారని ఊతప్ప తెలిపాడు. "ఇప్పుడు ఆటగాళ్లు సహజసిద్ధమైన ప్రతిభపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అందుకే ఎంఎస్ ధోనీ తనదైన శైలితో విజయవంతమయ్యాడు. ఇప్పుడు వైభవ్ కూడా అదే చేస్తున్నాడు. భిన్నమైన టెక్నిక్‌లు ఇప్పుడు ఆమోదయోగ్యంగా మారాయి. అదే సమయంలో సచిన్ టెండూల్కర్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ వంటి వారి సంప్రదాయబద్ధమైన ఆటను కూడా మనం ఆస్వాదిస్తాం" అని ఊతప్ప చెప్పుకొచ్చాడు.

# యువ ఆటగాళ్ల ఆకలే మా బలం.. జింబాబ్వే సిరీస్ విజయం తర్వాత అయ్యర్

- **జింబాబ్వేపై భారత్ 3-0తో క్లీన్‌స్వీప్**
- **యువ ఆటగాళ్లపై అయ్యర్ ప్రశంసలు**
- **మయాంక్ యాదవ్ ఆటతీరుపై ప్రత్యేక అభినందనలు**
- **వైభవ్ సూర్యవంశీ ఆరంభాలు కీలకమన్న కెప్టెన్**
- **ప్రతి ఆటగాడి సహకారమే విజయ రహస్యం**
- **తొలి టీ20 సిరీస్ విజయంపై ఆనందం**

**ఆశ్వి అప్డేట్స్**



జింబాబ్వేపై టీ20 సిరీస్‌ను 30తో క్లీన్‌స్వీప్ చేసిన తర్వాత భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ యువ ఆటగాళ్లపై ప్రశంసలు కురిపించాడు. జట్టులో చోటు నిలబెట్టుకోవాలనే తపన, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆకలే జట్టు విజయానికి ప్రధాన కారణమని చెప్పాడు. టీ20 కెప్టెన్‌గా తన తొలి సిరీస్ విజయాన్ని అందుకోవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతినిచ్చిందని వెల్లడించాడు.

కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఐర్లాండ్‌పై రెండు, ఇంగ్లండ్‌పై నాలుగు మ్యాచ్‌లు వరుసగా ఓడిపోయామని అయ్యర్ గుర్తు చేశాడు. అయితే జింబాబ్వేపై వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి క్లీన్‌స్వీప్ చేయడం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నాడు. ఫలితాల గురించి కాకుండా జట్టుగా ఒక ప్రమాణాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ఆడటంపైనే దృష్టి పెట్టామని వివరించాడు. యువ పేసర్ మయాంక్ యాదవ్‌ను అయ్యర్ ప్రత్యేకంగా ప్రశంసించాడు. మ్యాచ్‌లో ప్రతి బంతికి ముందు ఏం చేయాలని తనను అడిగేవాడని, నిర్ణయించిన ప్రణాళికను అద్భుతంగా అమలు చేశాడని కొనియాడాడు. అతడి వైఖరి, ఆటతీరు ఈ సిరీస్‌లో ప్రత్యేకంగా నిలిచాయని తెలిపాడు.

యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కూడా జట్టుకు అద్భుతమైన ఆరంభాలు అందించాడని అయ్యర్ చెప్పాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో అతడు ఇచ్చిన శుభారంభం జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిందన్నాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్, తిలక్ వర్మ కూడా తమవంతు బాధ్యతను నిర్వర్తించారని పేర్కొన్నాడు. ప్రతి ఆటగాడు తన పాత్రను సమర్థంగా పోషించినప్పుడే విజయాలు సాధ్యమవుతాయని, జింబాబ్వే సిరీస్‌లో అదే జరిగిందని అయ్యర్ అభిప్రాయపడ్డాడు.

PRINTED AT SMILYS ONLINE #6-7-48, SHOPPING COMPLEX, VANSTHALIPURAM,RANGA REDDY, TELANGANA - 500070,
PUBLISHER, EDITOR SHOBHA RANI KASOJU PRGI NO : TGMUL/26/A2874, PHONE NO: 7207282727,7207292727
editor@aashwi.in www.aashwi.net, www.aashwi.in SHOBHA PUBLICATION'S